RNI NO: TELTEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం AKSHARA VEDAM TELUGU DAILY

సంచిక : 311 | సంపుటి : 02 | సోమవారం 29-9-2025 | పేజీలు -8 | వెల: రూ. 05.00

విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాప్ రిపోర్టర్లు, జిల్లా ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును

ఎడిటర్ -పందిళ్ల రవీందర్ (9030653934)

తెలంగాణ స్టేట్ బ్యూరో పొన్నం ప్రసాద్ గౌడ్ 9666992524

## దేశానికే ఆదర్శంగా 'కొండారెడ్డిపల్లి'

- ప్రతి ఇంటికీ ఉచిత సోలార్ ప్లాంట్
- రూ.134 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- పాల్గొన్న మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకాటి శ్రీహరి



మహబూబ్‌నగర్--

సీఎం రేవంత్‌రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డి పల్లిలో ప్రతి ఇంటికీ, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలకూ అన్నింటికీ ఉచితంగా సోలార్ ప్లాంట్లను ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో గ్రామం విద్యుత్ స్వావలంభన సాధించి దేశంలోనే ఆదర్శ గ్రామంగా రూపుదిద్దుకుందని మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకాటి శ్రీహరి తెలిపారు. మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభంతో ఈ గ్రామం అభివృద్ధి దిశగా మరింత ముందడుగు వేస్తుందన్నారు. -మిగతా 2లో



## ముగ్గురు మావోయిస్టుల ఎన్‌కౌంటర్..

- ఛత్తీస్‌గఢ్ అడవుల్లో ఎదురుకాల్పులు


కొత్తగూడెం ప్రగతి మైదాన్,

ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి తుపాకులు గర్జించాయి. మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య ఆదివారం జరిగిన భీకరపోరులో ఓ మహిళ సహా ముగ్గురు మావోయిస్టులు నేలకొరిగారు. కాంకేర్ జిల్లా ఎస్పీ ఇంద్ర కల్యాణ్ కథనం ప్రకారం.. కాంకేర్ - గరియాబంద్ జిల్లాల సరిహద్దుల్లోని చింద్‌ఖడక్ గ్రామ సమీప అడవుల్లో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారం మేరకు జిల్లా రిజర్వు గార్డ్ (డీఆర్‌జీ), బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్, రాష్ట్ర పోలీసు బలగాలు సంయుక్తంగా సెర్చింగ్ ఆపరేషన్ నిర్వహించాయి. ఈ క్రమంలో వారికి మావోయిస్టులు తారసపడి కాల్పులు జరిపారు.వెంటనే అప్రమత్తమైన జవాన్లు.. ఎదురుకాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు చనిపోయారు. ఘటనా స్థలం నుంచి మావోయిస్టుల మృతదేహాలతోపాటు ఒక ఎస్ఎల్ఆర్ రైఫిల్, ఒక 303 రైఫిల్, ఒక 12 బోర్ గన్, ఇతర వస్తు సామగ్రిని జవాన్లు స్వాధీనపరుచుకున్నారు. మృతుల్లో ఒక మహిళా మావోయిస్టు సైతం ఉంది. మృతులను గుర్తించినట్లు ఎస్పీ ఇంద్రకల్యాణ్ తెలిపారు. వారిలో సీతనాడి, రవాస్ ఏరియా కమిటీ కార్యదర్శి సర్వణ్ మడకం అలియాస్ విశ్వనాథ్, నగారి ఏరియా కమిటీ సభ్యుడు రాజేశ్ అలియాస్ రాఖేశ్ హేమ్లా, మేయిన్‌పూర్-నూవాపాడా ప్రొటెక్షన్ టీమ్ సభ్యురాలు బసంతి కుంజమ్ అలియాస్ హిద్మేగా గుర్తించినట్లు ఆయన వెల్లడించారు.

# భూములు గుంజుకోం.. రైతులను మెప్పిస్తాం

### అవకాశం ఇస్తే ఫ్యూచర్ సిటీని న్యూయార్క్‌కు దీటుగా తీర్చిదిద్దుతా

- భాగ్యనగరం నుంచి బందర్‌పోర్ట్‌కు గ్రీన్‌ఫీల్డ్ రహదారి
- చెన్నై, బెంగళూరు నగరాలకు బుల్లెట్ రైళ్లు
- సింగరేణి కార్పొరేషన్ భవనాలకు పదెకరాలు కేటాయింపు
- 2026 డిసెంబర్‌లోగా పూర్తి చేయాలి
- భారత్ ఫ్యూచర్ సిటీ మీర్‌ఖాన్‌పేటలో ఎఫ్‌సీడీఏ భవనాలు, గ్రీన్‌ఫిల్డ్ రోడ్డు
- శంకుస్థాపనలో సీఎం రేవంత్‌రెడ్డి




రంగారెడ్డి -

"రైతుల నుంచి అప్పనంగా భూములు లాక్కోం.. రైతులను ఒప్పించి, మెప్పించి ముందుకు వెళ్తాం. మీ తాతల ఆస్తులు గుంజుకునే ఆలోచన నాకు లేదు. భూమి విలువ ఏంటో, రైతు బాధలు ఏంటో అర్థం చేసుకునే వాడిని నేను. బాధితులకు పూర్తిగా న్యాయం చేసిన తర్వాతే భూములు తీసుకుం టాం' అని సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. డిసెంబర్‌లో యంగ్ ఇండియా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభించుకోబో తున్నామని, ఫ్యూచర్‌సిటీ అభివృద్ధి పనులను ఇక్కడి నుంచే సమీక్షించబోతున్నామని తెలిపారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట -మిగతా 2 లో




# ఆసియాపై భారత్ తిలకం

### ఛేదనలో తిలక్ వర్మ వీరోచిత ఇన్నింగ్స్

- పాకిస్తాన్ 146/10,భారత్ 150/5
- ఫైనల్లో పాకిస్తాన్‌పై ఘన విజయం
- రికార్డు 9వ ఆసియా టైటిల్ వశం

హైదరాబాద్,-

అభిషేక్ శర్మ (5) ఆరంభంలోనే అవుటయ్యాడు. శుభ్‌మన్ గిల్ (12) మళ్లీ నిరాశపరిచాడు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (1) చేతులెత్తేశాడు. ఛేదనలో 20/3తో పీకల్లోతు ఒత్తిడిలో భారత్. గెలుపు గమనాన్ని నిర్దేశించే పవర్‌ప్లేలో పాకిస్తాన్ పైచేయి. టైటిల్ చేజారిందా? అనే అందోళన మొదలైన క్షణాలు..

కఠిన పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన తెలుగు తేజం తిలక్ వర్మ (69 నాటౌట్) వీరోచిత ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. సంజు శాంసన్ (24), శివం దూబె (33) జతగా విలువైన భాగస్వామ్యాలు నిర్మించిన తిలక్..భారత్‌ను గెలుపు బాటలో నడిపించాడు. తిలక్ వర్మ క్లాస్, మాస్ మేళవింపుతో కూడిన ఇన్నింగ్స్‌కు నెమ్మదిగా ఒత్తిడిలో చిత్తయిన పాకిస్తాన్ ఆసియా కప్‌లో ముచ్చటగా మూడోసారి భారత్ చేతిలో భంగపాటుకు గురైంది. తిలక్ దిద్దిన విజయంతో భారత్ రికార్డు తొమ్మిదోసారి ఆసియా కప్ విజేతగా అవతరించింది. 2 లో



# గ్రూప్-2 ఫలితాలు విడుదల

- ఎంపికైన వారి జాబితా వైబ్‌సైట్‌లో ఉంచిన టీజీపీఎస్సీ
- కోర్టు కేసు కారణంగా ఒక్క పోస్టు పెండింగ్





హైదరాబాద్ -

గ్రూప్ 2 ఫలితాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) చైర్మెన్ బుర్రా వెంకటేశం ఆదివారం విడుదల చేశారు. మొత్తం 783 పోస్టులకుగానూ ఎంపికైన 782 మంది జాబితాను వెల్లడించింది. ఒక్క పోస్టును కోర్టు కేసు కారణంగా పెండింగ్‌లో పెట్టారు. మొత్తం 18 క్యాటగిరీలకు సంబంధించి ఎంపికైన వారి జాబితాను టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్టు పేర్కొన్నారు. 2022లో గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదల చేసిన టీజీపీఎస్సీ 2024 డిసెంబరులో రాత పరీక్ష నిర్వహించింది. -మిగతా 2 లో


# యూఎస్ గోల్డ్‌కార్డ్‌పై.. భారతీయుల ఆసక్తి

- 30-40% మేర పెరిగిన విచారణలు
- వీరిలో అత్యధికులు సంపన్నులే
- హెచ్-1బీ ఆంక్షల నేపథ్యంలోనే




న్యూఢిల్లీ-

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్తగా ప్రకటించిన గోల్డ్ కార్డ్ పట్ల భారతీయులు ఆసక్తి చూపుతున్నారు. ప్రజాదరణ పొందిన నాన్ ఇమిగ్రెంట్ హెచ్-1బీ వీసా దరఖాస్తు రుసుమును 1 లక్ష డాలర్లకు పెంచిన నేపథ్యంలో ప్రత్యామ్నాయం కోసం భారతీయ ప్రతిభావంతులు చూస్తున్నారు. అమెరికా రెసిడెన్సీ పొందడానికి సత్వర మార్గమనే హామీని గోల్డ్ కార్డ్ ఇస్తుండటంతో భారతీయుల నుంచి విచారణలు 30-40 శాతం మేరకు పెరిగాయి. వీరిలో సంపన్నులు ఎక్కువగా ఉన్నారు. గోల్డ్ కార్డ్ జారీ కోసం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ ఈ నెల 19న సంతకం చేశారు. 1 మిలియన్ డాలర్లు చెల్లించి ఈ కార్డును కొనుక్కోవచ్చు. సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ నేపథ్యం గల మిడ్ కెరీర్ టెక్ ప్రొఫెషనల్స్ గోల్డ్ కార్డ్ పట్ల ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు.వ్యక్తిగతంగా 1 మిలియన్ డాలర్లు లేదా కార్పొరేట్ స్పాన్సర్‌షిప్ ద్వారా 2 మిలియన్ డాలర్లు అమెరికా ఖజానాకు 'బహుమతి' -మిగతా 2 లో



## వారంపాటు వర్షాలు..

- పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ
- శుక్ర, శనివారాల్లో భారీ వానలు

హైదరాబాద్,-

భారీ వర్షాలు రాష్ట్రాన్ని ఇప్పట్లో వీడే అవకాశాలు కనిపించడంలేదు. నైరుతి రుతుపవనాలు తెలంగాణపై చురుకుగానే కొనసాగుతున్నాయి. వాతావరణంలో పెరిగిన తేమ, అధిక ఉష్ణోగ్రతలలో సాయంత్రం సమయంలో క్యుములోనింబస్ మేఘాలు దట్టంగా ఏర్పడుతుండటంతో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉత్తర అండమాన్ ప్రాంతంలో 30న ఉపరితల ఆవర్తనం, బంగాళాఖాతంలో అక్టోబర్ 1న అల్పపీడననం ఏర్పడే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం-మిగతా 2 లో

# రేవంత్‌రెడ్డి నల్లమల్ల పులి కాదు..పిల్లి

### ఆల్మట్టి ఎత్తు పెంచుతుంటే సీఎం ఇంట్లో దాక్కున్నారా?

- పదవి కాపాడుకోవడానికే కర్నాటక కాంగ్రెస్ కుట్రలపై మౌనం
- కాంగ్రెస్, బీజేపీది తెలంగాణలో జాయింట్ వెంచర్ ప్రభుత్వం
- స్థానిక ఎన్నికల్లో ఆ రెండు పార్టీలను బొందపెట్టాలి
- అచ్చంపేట 'జన గర్జన' సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్



మహబూబ్‌నగర్ -

ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచి పాలమూరును ఎడారిగా మార్చే కర్నాటక కాంగ్రెస్ కుట్రలను అడ్డుకోకుండా నల్లమల్ల పులి అని చెప్పుకొనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. పిల్లిలాగా ఇంట్లో కూర్చున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు అన్నారు. రూ.70వేల కోట్లతో ఆల్మట్టి డ్యామ్ ఎత్తును మరో ఐదు మీటర్లు పెంచే కర్నాటక కుట్ర ఫలిస్తే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చుక్క కృష్ణా నీరు కూడా రాదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆల్మట్టి నిర్మాణాన్నే ఉమ్మడి రాష్ట్ర -మిగతా 2 లో

# 30న సద్దుల బతుకమ్మ

- తెలంగాణ సర్కార్ సర్క్యులర్ జారీ



హైదరాబాద్ -

రాష్ట్రంలో బతుకమ్మ పండుగ నిర్వహణపై ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. ఎంగిలి పూల బతుకమ్మ నుంచి లెక్క ప్రకారం తొమ్మిదో రోజు అనగా ఈ నెల 29 సోమవారం రోజున సద్దుల బతుకమ్మను నిర్వహించాలని కొందరు అర్చకులు చెబుతున్నారు. మరోవైపు 30న నిర్వహించాలని మరికొందరు సూచిస్తున్నారు. ఈ విషయంపై కొద్ది రోజులుగా అర్చకుల్లో నెలకొన్న ఈ సందిగ్ధా న్ని -మిగతా 2 లో

## ఆస్టరాయిడ్‌పై అణు బాంబుతో దాడి!

- చంద్రుడిపైకి వేగంగా దూసుకొస్తున్న ఓ ఆస్టరాయిడ్
- చంద్రుడిని 2032లో ఢీకొట్టబోతున్నదని సైంటిస్టులు అంచన



2 లో

## ముగ్గురు మావోయిస్టుల ఎన్‌కౌంటర్..

(మొదటి తరువాయి)

ఈ ఏడాది మార్చి 11న జనరల్ ర్యాంకుల జాబితాను వెల్లడించింది. అభ్యర్థులను ఎంపిక చేసి ఇప్పటికే సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియను పూర్తి చేశారు. తుది ప్రక్రియ ముగియడంతో ఈ గ్రూప్-2 ఉద్యోగాలకు సంబంధించిన తుది ఫలితాలను విడుదల చేశారు.

## యూఎస్ గోల్డ్‌కార్డ్‌పై.. భారతీయుల ఆసక్తి

(మొదటి తరువాయి)

గా ఇచ్చేవారికి గోల్డ్ కార్డు వస్తుంది. ఈ సొమ్మును తిరిగి చెల్లించరు. ఇది ఈబీ5 మాదిరిగా పెట్టుబడి ఆధారిత వీసా కాదు. ఈ సొమ్మును అమెరికన్ వాణిజ్య, పరిశ్రమలకు ఇచ్చే కంట్రిబ్యూషన్‌గా పరిగణిస్తారు. ఇప్పటికే 2.5 లక్షల మంది ఆసక్తి చూపుతున్నారని అమెరికా కామర్స్ సెక్రటరీ హెూవార్డ్ లుట్నిక్ చెప్పారని సింఘానియా అండ్ కో మేనేజింగ్ పార్టనర్ రోహిత్ జైన్ తెలిపారు. ఇదిలావుండగా, ఎపోనిమస్ లా ఫర్మ్‌ను నడుపుతున్న ప్రాచీ షా మాట్లాడుతూ, గోల్డ్ కార్డ్ పట్ల దక్షిణాసియా క్లయింట్లలో ఆసక్తి తక్కువగా ఉందన్నారు. దీనికి కారణం నాన్ రిఫండబుల్ 1 మిలియన్ డాలర్లు చెల్లించాలనే నిబంధనేనని చెప్పారు. ఇమిగ్రేషన్ లాయర్లు స్పందిస్తూ, కొందరు భారతీయులు ఇతర దేశాలవైపు చూస్తున్నారన్నారు. ట్రంప్ మరోవైపు ప్లాటినం కార్డును తేవడానికి చూస్తున్నారు. ఈ కార్డు, రెసిడెన్సీ పర్మిట్ కోసం 5 మిలియన్ డాలర్లు కంట్రిబ్యూట్ చేయవలసి ఉంటుందని చెప్తున్నారు.

## వారంపాటు వర్షాలు..

(మొదటి తరువాయి)

వెల్లడించింది. ఆ ప్రభావంతో వారంపాటు ఉరుములు, మెరుపులు, బలమైన గాలులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. అక్టోబర్ 3, 4 తేదీల్లో భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాలకు వారంపాటు ఎల్లో అలెర్ట్ జారీచేశారు. ఆదివారం వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసినట్టు తెలిపారు.

## 30న సద్దుల బతుకమ్మ

(మొదటి తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం తొలిగించింది. 30వ తేదీ మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ నిర్వహించుకో వాలని అధికారిక ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా అన్ని జిల్లాల కలెక్టర్లు, స్థానిక అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచనలు ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సర్క్యులర్ జారీ చేశారు.

## ఆస్టరాయిడ్‌పై అణు బాంబుతో దాడి!

చంద్రుడిపైకి వేగంగా దూసుకొస్తున్న ఓ ఆస్టరాయిడ్

చంద్రుడిని 2032లో ఢీకొట్టబోతున్నదని సైంటిస్టులు అంచన

వాషింగ్టన్,

చంద్రుడిపైకి వేగంగా దూసుకొస్తున్న ఓ ఆస్టరాయిడ్‌ను అణు బాంబు దాడితో తుత్తునియలు చేయాలని 'నాసా' భావిస్తున్నది. రోదసిలో 'వైఆర్4' అనే ఆస్టరాయిడ్ చంద్రుడిని 2032లో ఢీకొట్టబోతున్నదని సైంటిస్టులు అంచనావేస్తున్నారు. దీనిని అడ్డుకునేందుకు ఒక మెగాటన్ న్యూక్లియర్ బాంబ్‌ను ఆస్టరాయిడ్‌పై ప్రయోగించాలని నాసా సైంటిస్టులు చెబుతున్నారు. 60మీటర్ల వెడల్పున్న ఈ ఆస్టరాయిడ్ ఒకవేళ చంద్రుడిని ఢీకొడితే.. దీని శకలాలు రోదసిలోకి దూసుకొస్తాయి. ఇవి చంద్రుడు, భూమి చుట్టూ తిరుగుతున్న అనేక శాటిలైట్స్, అంతరిక్ష కేంద్రాలను తాకే ముప్పు పొంచివుంది. చిన్న చిన్న పరిమాణంలోనివి కొన్ని భూమిని కూడా తాకొచ్చు. న్యూక్లియర్ బాంబు కాకుండా మరో ఆప్షన్.. 'కైనటిక్ ఇంపాక్టర్'తో ఆస్టరాయిడ్ దిశను మార్చొచ్చు. అయితే ఇందులో చాలా రిస్క్ ఉందని, మన అంచనా తప్పి.. ఆస్టరాయిడ్ భూమి మీదకు దూసుకొచ్చే ప్రమాదం కూడా ఉంటుందని నిపుణులు హెచ్చరించారు. ఆస్టరాయిడ్ కచ్చితంగా చంద్రుడిని ఢీకొనే అవకాశముంటే.. అణు బాంబు దాడి ఒక్కటే మార్గమని సూచిస్తున్నారు.

## దేశానికే ఆదర్శంగా 'కొండారెడ్డిపల్లి'

(మొదటి తరువాయి)

ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు డా.వంశీకృష్ణ, డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, డైరీ చైర్మెన్ గుత్తా అమిత్ రెడ్డి, కొండారెడ్డిపల్లి అభివృద్ధి కమిటీ చైర్మెన్ కృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌తో కలిసి మంత్రులు పాల్గొని రూ.134 కోట్ల వ్యయంతో కూడిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. మరికొన్నింటికి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాసంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా సీఎం నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా ముందుకెళు తోందన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్య సేవలు, యువతకు నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. కొండారెడ్డిపల్లిలో 516 గృహాలు, ప్రభుత్వ కార్యా లయాలు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలన్నింటికీ రూ.10.53 కోట్ల వ్యయంతో సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. గ్రామస్తులకు విద్యుత్ వినియోగంలో స్వాతంత్ర్యం కల్పించడమే కాకుండా ఆర్థిక ఆదాయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. సోలార్ విద్యుత్ వల్ల పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక ఆదాయంతో పాటు పునరుత్పత్తి శక్తికి కూడా దోహదం చేస్తుందని తెలిపారు. ప్రతి ఇంటి నుంచి నెలకు 360 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, దీంట్లో ఇంటి వినియోగానికి సుమారు 120 యూనిట్లు ఉపయోగిస్తే.. మిగిలినదాన్ని గ్రిడ్‌కు అనుసంధానం చేసినట్టు తెలిపారు. ఇందులో ప్రతి యూనిట్‌కు రూ.5.25 చెల్లించేందుకు విద్యుత్ పంపిణీ సంస్థ లబ్ధిదారులతో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. సెప్టెంబర్ నెలలో మొత్తం గ్రామం నుంచి సుమారు ఒక లక్ష యూనిట్ల విద్యుత్‌ను గ్రిడ్‌కు పంపారని, తద్వారా గ్రామస్తులకు సుమారు రూ.5 లక్షల ఆదాయం సమకూరిందని తెలిపారు.

# ఆసియాపై భారత్ తిలకం

- పాకిస్తాన్ 146/10, భారత్ 150/5
- ఫైనల్లో పాకిస్తాన్‌పై ఘన విజయం
- రికార్డు 9వ ఆసియా టైటిల్ వశం




**దుబాయ్ -**

తెలుగు తేజం తిలక్ వర్మ (69 నాటౌట్, 53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లు) చితక్కొట్టాడు. ఉత్కంఠభరిత టైటిల్ పోరులో మిస్టర్ కూల్ ఇన్నింగ్స్ ఆడిన తిలక్ వర్మ అజేయ అర్థ సెంచరీతో భారత్‌కు అద్వితీయ విజయాన్ని అందించాడు. తిలక్ వర్మకుతోడు శివం దూబె (33, 22 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), సంజు శాంసన్ (24, 21 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) రాణించటంతో ఆదివారం దుబారులో జరిగిన ఆసియా కప్ ఫైనల్లో పాకిస్తాన్‌పై భారత్ 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 147 పరుగుల లక్ష్యాన్ని 19.4 ఓవర్లలోనే ఛేదించిన భారత్.. రికార్డు 9వ ఆసియా కప్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. తొలుత పాకిస్తాన్ 19.1 ఓవర్లలో 146 పరుగులకు కుప్పకూలింది. స్పిన్నర్లు కుల్‌దీప్ యాదవ్ (4/30), అక్షర్ పటేల్ (2/26), వరుణ్ చక్రవర్తి (2/30), పేసర్ జశ్‌ప్రీత్ బుమ్రా (2/25) సమిష్టిగా రాణించారు. పాక్ ఓపెనర్లు ఫర్హాన్ (57, 38 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లు), ఫకర్ జమాన్ (46, 35 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) మెరిసినా.. మిడిల్, లోయర్ ఆర్డర్ స్పిన్ మాయకు కుప్పకూలింది. ఆసియా కప్ ఫైనల్లో భారత్, పాకిస్తాన్ తొలిసారి తలపడగా.. టీమ్ ఇండియా అలవోక విజయం అందుకుంది.

**తిలక్ వర్మ షో**

147 పరుగుల ఛేదనలో భారత్ దారుణంగా తడబడింది. ఫామ్‌లో ఉన్న అభిషేక్ శర్మ (5) సహా శుభ్‌మన్ గిల్ (12), సూర్యకుమార్ యాదవ్ (1) తొలి నాలుగు ఓవర్లకే డగౌట్‌కు చేరారు. పాక్ పేసర్లు ఉత్సాహంలో విజృభిస్తున్న వేళ క్రీజులోకి వచ్చిన తిలక్ వర్మ (69 నాటౌట్) అసమాన ఇన్నింగ్స్ ఆడాడు. ఒత్తిడిలో ఎంతో సంయమనంతో ఆడిన తిలక్ ఆఖరు ఐదు ఓవర్లలో జూలు విదిల్చాడు. మూడు ఫోర్లు, మూడు సిక్సర్లు బాదిన తిలక్ 41 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించాడు. తొలుత సంజు శాంసన్ (24)తో కలిసి నాల్గో వికెట్‌కు 50 బంతుల్లో 57 పరుగులు జోడించాడు. శివం దూబె (33)తో కలిసి ఐదో వికెట్‌కు 40 బంతుల్లోనే 60 పరుగులు పిండుకున్నాడు. దూబె సైతం రెండేసి సిక్సర్లు, ఫోర్లతో మెరువగా.. పాక్ బౌలర్లు ఒత్తిడిలో కూరుకున్నారు. ఆఖర్లో దూబె అవుటైనా.. రింకు సింగ్ (4 నాటౌట్) విన్నింగ్ షాట్‌తో లాంఛనం ముగించాడు. పాక్ బౌలర్లలో ఫహీమ్ అష్రాఫ్ (3/29) మూడు వికెట్లు పడగొట్టాడు.

**స్పిన్ మాయాజాలం**

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన పాకిస్తాన్‌కు ఓపెనర్లు ఫర్హాన్ (57), ఫకర్ జమాన్ (46) అదిరే ఆరంభం అందించారు. ఫర్హాన్ భారత బౌలర్లపై ఎదురుదాడి చేశాడు. మరో ఎండ్‌లో ఫకర్ జమాన్ చక్కటి సహకారం అందించాడు. ఫర్హాన్ దండెత్తటంతో స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ తొలి రెండు ఓవర్లలోనే 23 పరుగులు సమర్పించుకున్నాడు. ఫర్హాన్ ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లతో 35 బంతుల్లో అర్థ సెంచరీ బాదాడు. ఫర్హాన్ జోరుతో పాకిస్తాన్ భారీ స్కోరు దిశగా సాగింది. పవర్‌ప్లేలో వికెట్ పడలేదు, దీంతో భారత బౌలర్లు ఒత్తిడిలో పడ్డారు. ఇన్నింగ్స్ పదో ఓవర్లో వరుణ్ చక్రవర్తి మాయకు ఫర్హాన్ నిష్క్రమించాడు. దీంతో భారత్ కాస్త తేరుకుంది.

**మాయ చేశారు**

పాకిస్తాన్ ఓ దశలో 113/1తో పటిష్టంగా నిలిచింది. 200 పరుగులపై కన్నేసిన పాక్‌ను బౌలర్లు సమిష్టిగా కొట్టారు. దీంతో పాక్ చివరి 9 వికెట్లను 33 పరుగులకే కోల్పోయింది. తొలుత తడబడిన కుల్‌దీప్.. తన ఆఖరు ఓవర్లో ఏకంగా మూడు వికెట్లు పడగొట్టాడు. వరుణ్ ఓవర్లో భారీ సిక్సర్ బాదిన ఫకర్ జమాన్.. తర్వాతి బంతికి వికెట్ కోల్పోయాడు. ఇక్కడ్నుంచి నిలకడగా వికెట్లు పడగొట్టిన భారత్.. మ్యాచ్‌ను చేతుల్లోకి తీసుకుంది. టాప్-3 బ్యాటర్లు ఫర్హాన్, ఫకర్, ఆయుబ్ (14) మినహా ఆ జట్టులో మరో బ్యాటర్ రాణించలేదు. హారీశ్ (0), సల్మాన్ (8), హుస్సేన్ (1), నవాజ్ (6), షహీన్ షా (0), ఫహీమ్ (0), రవూఫ్ (6)లు తేలిపోయారు. 19.1 ఓవర్లలో 146 పరుగులకు పాకిస్తాన్ కథ ముగిసింది. భారత బౌలర్లలో బుమ్రా (2/25), వరుణ్ (2/30), అక్షర్ (2/26), కుల్‌దీప్ (4/30) రాణించారు.

# భూములు గుంజుకోం.. రైతులను మెప్పిస్తాం

(మొదటి తరువాయి)



వేదికగా ఎఫ్‌సీడీఏ భవనం సహా రావిర్యాల నుంచి ఆమనగల్ వరకు నిర్మించనున్న రేడియల్ రోడ్లకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. 'ఇక సచివాలయంలో కాకుండా 'ఫ్యూచర్‌సిటీ ఆఫీసులో కూర్చొంటా.. నెలకు మూడు సార్లు ఇక్కడే ఉంటా' అని సీఎం తెలిపారు. పెట్టుబ డిదారులనే కాదు.. మొత్తం ప్రపంచాన్ని ఇక్కడికే రప్పిస్తానని, ఏ అభివృద్ధి కార్యక్రమమైె నా ఇకపై ఇక్కడి నుంచే చేపడుతానని చెప్పారు.

తనతో పాటు ఉపముఖ్యమంత్రి భట్టి కూడా నెలకు నాలుగు సార్లు ఇక్కడికి వచ్చి తన కార్యకలాపాలను కొనసాగిస్తారన్నారు. సింగరే ణి సంస్థ కోసం 10 ఎకరాలు కేటాయించి, 2026 డిసెంబర్‌లోగా ఆఫీసును ప్రారంభించాల్సిం దిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. విజయ దశమి మనకు విజయాలను చేకూరుస్తోందన్నారు. వాతావరణ శాఖ చెప్పినట్టు నాలుగైదు రోజుల నుంచి విపరీతమైన వర్షాల వల్ల ఎవరూ బయటికి వెళ్లలేదని, కానీ మంచి సంకల్పంతో చేపట్టిన 'నవ్య.. భవ్య.. భారత్ ఫ్యూచర్‌సిటీ' శంకుస్థాపన కోసం ఈ రోజు వర్షం సహకరించిందన్నారు. ఇక్కడ రేవంత్‌రెడ్డికి భూములున్నాయని ఆయన కోసమే నగరం కడుతున్నారంటూ చాలా మంది కుట్రలు, కుతంత్రాలు చేస్తూ ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. భూములుంటే భూమి మీదే ఉంటుందని, రహస్యంగా దాచుకోవడానికి నా దగ్గరేమీ లేదని, దానికి రికార్డులు ఉంటాయని, తన గురించో.. తన సహచర మంత్రుల గురించో ఆలోచన చేయడం లేదని, తామంతా రేపటి తరాల కోసమే ఆలోచన చేస్తున్నామని సీఎం ఉద్ఘాటించారు. 436 ఏండ్ల క్రితం కులీకుతుబ్ షాహీ హైదరాబాద్ నగరానికి పునాదులు వేసినప్పుడు చెరువులు, నదుల్లో ఏ విధంగా చేపల సమూహం ఉండేదో.. అదే విధంగా హైదరాబాద్ విరజిల్లాలని ఆకాంక్షించారు. అలాగే, నిజాం నవాబ్ 226 ఏండ్ల క్రితం సికింద్రాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేశారని తెలిపారు. ఆనాడు చంద్రబాబు, వైఎస్సార్ తమకెందుకు అనుకుని ఉంటే.. హైటెక్‌సిటీ, ఔటర్‌రింగ్‌రోడ్డు, శంషాబాద్ ఎయిర్‌పోర్టు వచ్చేవి కాదన్నారు. ఆనాటి నాయకుల ఆలోచన వల్లనే ఫార్మా, ఐటీ రంగంలో ప్రపంచంతో పోటీపడుతున్నామని తెలిపారు. న్యూయార్క్, జపాన్, సింగపూర్, దుబారు తరహాలో ఫ్యూచర్‌సిటీ గురించి గొప్పగా చెప్పుకునేలా తీర్చిదిద్దుతామన్నారు. తమకు పదేండ్లు అవకాశం ఇస్తే.. న్యూయార్క్‌లో ఉన్నవాళ్లు కూడా ఫ్యూచర్ సిటీ గురించి గొప్పగా చెప్పుకునేలా అభివృద్ధి చేస్తామని స్పష్టంచేశారు. అలాగే, ఫ్యూచర్‌సిటీ నుంచి శ్రీశైలం వరకు 100 మీటర్ల రోడ్డు వేస్తున్నామని అన్నారు. ఇటు ఫ్యూచర్‌సిటీ నుంచి అటు బెంగళూరు వరకు రోడ్డు సహా బుల్లెట్ ట్రైన్ మంజూరు చేయించుకున్నామని తెలిపారు. దక్షిణ భారతదేశంలో పోర్టు లేని రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని, ఈ కొరతను తీర్చేందుకు మచిలీపట్నం వరకు రోడ్డు వేస్తున్నామన్నారు. ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా చెన్నై వరకు బుల్లెట్ ట్రైన్‌కు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. ఫ్యూచర్‌సిటీలో ఓవర్‌హెడ్ విద్యుత్ లైన్లు కూడా తొలగించి, యూజీ కేబుల్స్ వేయబోతున్నట్టు చెప్పారు

# రేవంత్‌రెడ్డి నల్లమల్ల పులి కాదు..పిల్లి

(మొదటి తరువాయి)

ప్రభుత్వాలు వ్యతిరేకించిన విషయాన్ని గుర్తుచేశారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో నిర్వహించిన 'బీఆర్ఎస్ జన గర్జన' సభలో కేటీఆర్ మాట్లాడారు. ఆల్మట్టి ఎత్తు పెరిగితే కొడంగల్ లిఫ్ట్, పాలమూరు ఎత్తిపోతలు, శ్రీశైలం డ్యామ్ నిరుపయోగంగా మారతాయన్నారు. దక్షిణ తెలంగాణను ఎండబెట్టే కుట్రలపై ఢిల్లీలో రాహుల్ గాంధీ, ఇక్కడ రేవంత్‌రెడ్డి ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. సీఎం పదవి కాపాడుకునేందుకే రేవంత్ మౌనంగా ఉన్నారని చెప్పారు. ఏ రోజుకైనా తెలంగాణ ప్రయోజనాల కోసం కొట్లాడేది ఒక్క కేసీఆర్ మాత్రమేనని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డికి దమ్ముంటే కర్నాటక ముఖ్యమంత్రిని ఢిల్లీకి పిలిపించి రాహుల్ గాంధీతో మాట్లాడించి, ఆల్మట్టి ఎత్తు పెంపును ఆపించాలని సవాల్ విసిరారు. లేదంటే గులాబీ దండే స్వయంగా వెళ్లి అడ్డుకుంటుందని హెచ్చరించారు. కేసీఆర్‌కు పేరు వస్తుందన్న అక్కసుతో బీఆర్ఎస్ హయాంలో 90శాతం పూర్తయిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని కాంగ్రెస్ పక్కనపెట్టిందని విమర్శించారు. ఆ ప్రాజెక్టుతో ఏ సంబంధం లేని జైపాల్‌రెడ్డి పేరు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. 70వేల ఎకరాలకు నీళ్లిచ్చేందుకు రూ.1350 కోట్లతో అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని బీఆర్ఎస్ హయాంలో మంజూరు చేశామని, అచ్చంపేట బిడ్డ అని చెప్పుకునే రేవంత్‌రెడ్డి ఆ పథకాన్ని పూర్తి చేయకుండా పక్కన పెట్టారని ఆరోపించారు.

**స్థానిక ఎన్నికల్లో ఆ రెండు పార్టీలను బొంద పెట్టాలి**

ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలోని ప్రతి వర్గాన్ని దారుణంగా మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ దోఖాను ప్రజలకు గుర్తుచేయడానికే 'కాంగ్రెస్ బకాయి కార్డు' ఉద్యమాన్ని ప్రారంభిం చామని అన్నారు. ఓట్లు అడగడానికి వచ్చే కాంగ్రెస్ నేతలను ప్రజలు ఈ బాకీ కార్డు చూపించి నిలదీయాలని, ఇదే ప్రజల చేతుల్లోని బ్రహ్మాస్త్రమని తెలిపారు. రియల్ ఎస్టేట్ దందాలతో వందల కోట్లు సంపాదిస్తున్న కాంగ్రెస్ నేతలు ఓటుకు రూ.5వేలు ఇచ్చినా, బాకీ డబ్బులు ఎప్పుడు ఇస్తారని నిలదీయాలని సూచించారు. కాంగ్రెస్ నేతలు డబ్బులిచ్చి ప్రమాణాలు చేయించినా, ఉత్తుత్తి ప్రమాణాలు చేసి కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. యూరియా ఇవ్వకుండా, రైతుబంధు వేయకుండా, వడ్లకు బోనస్ ప్రకటించకుండా రేవంత్‌రెడ్డి రైతులను అరిగోస పెడుతున్నారని విమర్శించారు. తెలంగాణలో నడుస్తున్నది కాంగ్రెస్-బీజేపీ జాయింట్ వెంచర్ ప్రభుత్వమని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. గతేడాది సెప్టెంబర్ 27న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఈడీ దాడుల్లో నోట్ల కట్టలు దొరికాయని ప్రచారం చేశారని, కానీ ఆయన కాంగ్రెస్‌లో చేరి, ఏడాది గడిచినా ఈడీ నోరు మెదపడం లేదని, ఇదే వారి అవగాహనకు నిదర్శనమన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

**-బోడుప్పల్లో 345వ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు జ్ఞానమాల**

**-బీసీలు రాజకీయంగా మరింత అభివృద్ధి చెందాలి**

**-బీసీలకు 42% రిజర్వేషన్ ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు**

**-అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య**



**అక్షర వేదం/ మేడ్చల్ మల్కాజిగిరి/ మేడిపల్లి: బోడుప్పల్, సెప్టెంబర్ 28,**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 345వ ఆదివారం జ్ఞానమాల సమర్పించి నివాళులర్పించాలి.ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రిజర్వేషన్ కోసం పోరాడుతున్న బీసీలకు న్యాయం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించి ప్రత్యేక జీవో జారీ చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. త్వరలో రాబోతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం బీసీల రిజర్వేషన్ పకడ్బందీగా అమలు అదేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుని, వెనుకబడిన బీసీలకు ప్రాధాన్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని బీసీలను ఏకమై స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధికంగా పోటీ చేసి విజయం సాధించాలని అప్పుడే బహుజన రాజ్యాధికారం సహకారం అవుతుందని మైసయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో రాపోలు శ్రీరాములు, కామగళ్ల బాబు, గరుగుల యాకయ్య, బండారి సాయి, చిల్ల అంజయ్య, యేసు రాజు, రాకేష్, ముక్కెర్ల స్వామి, పాండు, ప్రవీణ్, వాసు, సుశాంత్, జానీ, శ్రీకాంత్, ప్రశాంత్, బద్రి, వెంకట్, సుజయ్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# పరాంకుశం రఘు నారాయణకు జాతీయ సాహిత్య పురస్కారం సాహితీ కిరీటి అవార్డు ప్రదానం

**-శ్రీ శ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో హైదరాబాదులోని బిర్లా ఆడిటోరియం నందు ప్రదానోత్సవం**




**అక్షర వేదం /తొర్రూరు రెవెన్యూ డివిజన్ , మహబూబాబాద్ జిల్లా :-సెప్టెంబర్ 28.**
తెలంగాణ రాష్ట్రం,మహబూబాబాద్ జిల్లా,తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రానికి చెందిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,విశ్రాంత ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడైన పరాంకుశం రఘు నారాయణకు శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో సాహితీ కిరీటి జాతీయ ప్రతిభా పురస్కార ప్రధానోత్సవంలో భాగంగా శాలువా,మెమంటో, పూలమాలతో ఆయనను సత్కరించారు.ఈ సన్మాన కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక మేనేజింగ్ డైరెక్టర్ కత్తిమండ ప్రతాప్ కుమార్, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ నాలేశ్వరం శంకరం ,జాతీయ అధ్యక్షురాలు జి.ఈశ్వరీ భూషణం, ప్రధాన కార్యదర్శి డాక్టర్ టి. పార్థసారథి,యువజన విభాగం అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ జాతీయ కార్యనిర్వహణ కార్యదర్శి డాక్టర్ సతీష్ ఎర్ర, జాతీయ కల్చరల్ వింగ్ డైరెక్టర్ దేగా విజయకుమార్,జాతీయ లీగల్ సెల్ కన్వీనర్ వై. కరుణాకర్ రావు, తదితరుల చేతుల మీదుగా ఈ అవార్డు ప్రదానోత్సవం జరిగింది.మొదటగా1984 వ సంవత్సరంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య చేతుల మీదుగా,బాలరంజని పేరుతో తాను రాసిన మొదటి గేయ సంచికను ఆవిష్కరింపజేసి తన సాహితీ ప్రస్థానానికి స్వీకారం చుట్టారు.అదే క్రమంలో సామాజిక స్పృహ కలిగిన ప్రేరణాత్మక, స్ఫూర్తిదాయక,సందేశాత్మక, కవితలు,వ్యాసాలు,మినీ కథలు ఆయన కలం నుండి ఎన్నో ఎన్నెన్నో జాలు వారాయి.ఇవి ఆంధ్రజ్యోతి,నమస్తే తెలంగాణ, ఆంధ్రభూమి, మరో అంతర్జాల పత్రికలైన తెలుగులోకం, మహానగరంలో, వరంగల్ వాయిస్,అక్షర వేదం దినపత్రికల్లోనూ,జాగృతి వార పత్రికలోనూ,తెలుగు విద్యార్థి మాసపత్రికలోనూ ,ప్రచురితమైనాయి. అలాగే ఇటీవలి కాలంలో తను రాసిన 10 విద్యా సంబంధిత విశ్లేషణాత్మక వ్యాసాలు పలు దినపత్రికల్లో ప్రచురితమవగా,వాటనిటిని క్రోడీకరించి ఒక బుక్ లెట్ రూపంలో తయారుచేసి ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యా కమిషన్ గౌరవసభ్యుల్లో ఒకరైన ప్రొఫెసర్ విశ్వేశ్వర్ రావు కి స్వయంగా ఆ సంపుటిని అందజేసినారు. పరస్పరం సహకారభావంతో వెలువడిన సుమారు 30 సంచికలల్లో ఆయన కవితలు ప్రచురింపబడినాయి. అలాగే శ్రీశ్రీ కళావేదిక,ఉదయ సాహితీ,ముర.సం,అక్షర కౌముది,గౌతమేశ్వర సాహితీ సంస్థ,మహతి సాహితీ కవితా సంగమం,గోదావరి రచయితల సంఘం,విశ్వ సాహితీ, పీస్ వరల్డ్ తదితర సాహితీ సంస్థలు అంతర్జాల మాధ్యమంగా పలురకాల అంశాలపై నిర్వహించిన కవితా పోటీల్లో సైతం టాప్ టెన్ లోనూ,టాప్‌బి 20 లోనూ వీరి కవితలు ఎంపిక కాబడి ప్రత్యేక ప్రశంసాపత్రాలు పొందినారు. ఈ సందర్భంగా రఘు నారాయణ మాట్లాడుతూ తనలోని అక్షర సేవలు ,సాహిత్య, సామాజిక, సృజనాత్మకతను గుర్తించి ఈ జాతీయ సాహితీ పురస్కారం సాహితీ కిరీటి అవార్డుకు ఎంపిక చేసిన శ్రీ శ్రీ కళావేదిక మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ కి జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీ భూషణం గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భం పురస్కరించుకొని తోటి సాహితీ మిత్రులందరూ రఘు నారాయణకు అభినందనలు తెలిపారు.ప్రపంచ తెలుగు సంస్కృతి కళావేదిక,తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్,తెలుగు రైటర్స్ అకాడమీ సౌజన్యంతో నాన్ స్టాప్ కార్యక్రమాలతో 36 ప్రపంచ రికార్డులు సాధించిన, తెలుగు భాష సంస్కృతి, వైభవం ,సాహిత్యం, తెలుగు కళల పరిరక్షణ కొరకు నిరంతరంగా కృషి చేస్తున్న,ఐఎస్ఓ గుర్తింపు పొందిన మొట్టమొదటి సాహితీ సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో హైదరాబాదులోని బిర్లా ఆడిటోరియం నందు ఈనెల 28వ తేదీన నిర్వహించే సాహితీ పట్టాభిషేక మహోత్సవంలో భాగంగా రఘునారాయణకు ఈ అవార్డు ప్రధానం చేయనున్నారు.

# సింగరేణిలో మహిళా కార్మికులకు బతుకమ్మ సెలవు ఇవ్వాలి

**-మహిళా కార్మికుల మనోభావాలను సింగరేణి యాజమాన్యం గౌరవించాలి**

**-మాజీ ఎంపీటీసీ ఫోరం జిల్లా అధ్యక్షులు,బీజేపీ సీనియర్ నాయకులు మొల్మురి శ్రీనివాస్**

**అక్షర వేదం:సెప్టెంబర్ 28,రామగిరి.**
సెంటినరీ కాలనీ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎంపీటీసీ ఫోరం జిల్లా అధ్యక్షులు,బీజేపీ సీనియర్ నాయకులు మొల్మురి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవ పండుగగా జరుపుకునే బతుకమ్మ పండుగ సందర్భంగా సింగరేణి కంపెనీలో పనిచేస్తున్న మహిళా కార్మికులకు ప్రత్యేక సెలవు ప్రకటించాలని అలాగే ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగను అధికారిక పండుగగా గుర్తించి,పాఠశాలలు,కార్యాలయాలకు సెలవు ఇస్తోంది.అయితే వేలాది మంది మహిళలు పనిచేస్తున్న సింగరేణి బొగ్గు గనుల్లో ఇప్పటికీ ప్రత్యేక బతుకమ్మ సెలవు అమలు కాలేదు. ఉద్యోగినులు చెబుతున్నట్లు,బతుకమ్మ పండుగ తమ సాంప్రదాయాలకు, ఆచారాలకు, కుటుంబ సమైక్యతకు ప్రతీక.ఇలాంటి వేడుకలకు సెలవు ఇస్తే మహిళా కార్మికుల ఉత్సాహం మరింత పెరుగుతుందని అభిప్రాయపడుతున్నారు. కార్మిక సంఘాల ప్రతినిధులు కూడా ఈ డిమాండ్‌ను మద్దతు ఇస్తూ,సింగరేణి యాజమాన్యంచే వెంటనే ఒక రోజు బతుకమ్మ సెలవు ప్రకటించాలని కోరారు.మహిళా కార్మికుల మనోభావాలను గౌరవిస్తూ,సింగరేణి



యాజమాన్యం బతుకమ్మ పండుగ రోజును వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలి అని పేర్కొన్నారు.అలాగే పూలతో అన్ని దేవుళ్లను పూజిస్తాం కానీ పూలను కూడా పూజించే తెలంగాణ ప్రాంతం బతుకమ్మ అంటాము బతుకమ్మ పండుగ గురించి జాతీయ పండుగ గుర్తించాలని కేంద్ర మంత్రులు జి కిషన్ రెడ్డి,బండి సంజయ్,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు దృష్టికి తీసుకొని వెళ్తా అని బిజెపి ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మొలమూరు శ్రీనివాస్ అన్నారు.

# అమ్మ వారి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలి

**- మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్**



**రామగిరి సెప్టెంబర్ 28**
రామగిరి మండల పరిధిలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలలో ఆదివారం ఏడవ రోజు శ్రీ మహా చండి దేవిగా దర్శనం ఇచ్చారు.నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజున అమ్మ వారి నీ శ్రీ మహాచండి దేవిగా అలంకరించి వేద పండితులు మంత్రోచ్ఛారణల నడుమ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు తదనంతరం మహా ప్రసాద వితరణ చేశారు.అనంతరం పన్నూర్ మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మ వారి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారి నీ కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు సతీష్, వెంకటేష్, సంతోష్ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సి సి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన మాజీ ఏంపిటిసి చిందం మహేష్



**అక్షర వేదం:సెప్టెంబర్ 28,రామగిరి.**
ఆదివారం రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు,మాజీ ఏంపిటిసి చిందం మహేష్ 15వ ఆర్థిక సంఘం గ్రాంట్ రూ.3,00,000 నిధులతో శ్రీ శ్రీ శ్రీ శివ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం,శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం ముందు సి సి రోడ్డు నిర్మాణ పనులు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా మాజీ ఏంపిటిసి చిందం మహేష్ స్థానిక ప్రజల సమక్షంలో కొబ్బరికాయ కొట్టి శుభారంభం చేశారు.ఈ కార్యక్రమంలో రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న,రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కోర్ కొప్పుల నీరజ తులసి రామ్, సెంటె నరి కాలనీ టౌన్ అధ్యక్షుడు కాటం సత్యం, మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి,మాజీ సర్పంచ్ దేవునూరి శ్రీనివాస్,రజిత సంఘటిత మండల అధ్యక్షుడు ఉడుత శంకర్,జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ మట్ట రాజ్ కుమార్,దేవునూరి రాజేష్, శ్రీధర్ వీణ,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం హర్షించదగ్గ విషయం

**- మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్**



**అక్షర వేదం:సెప్టెంబర్ 28,రామగిరి.**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా బీసీలకు స్థానిక సంస్థల్లో రాజకీయ అవకాశాలు పెంచేందుకు కృషి చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు రామగిరి మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు.జనాభాలో ఎంత శాతం ఉంటే అంత అవకాశాలు కల్పించాలనే రాహుల్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం ఎంతో సాహసోపేతంగా తీసుకున్న ఈ చారిత్రక నిర్ణయం వల్ల బీసీ వర్గాల ప్రజలు రాజకీయంగా మెరుగైన అవకాశాలు పొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.బీసీల రాజకీయ ప్రాతినిధ్యాన్ని కాలరాసే విధంగా ఎవరు ప్రయత్నం చేయవద్దని కోరారు.


## ప్రేమ,శాంతికి ప్రతిరూపం శక్తి స్వరూపిణీ దుర్గామాత





**అక్షర వేదం: సెప్టెంబర్ 28,రామగిరి.**
మానవాళి సుఖ,సంతోషాల కోసం ప్రేమను శాంతిని పంచే శక్తి స్వరూపిణీ దుర్గామాత అని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు.రత్నాపూర్ లో ఏర్పాటు చేసిన మండపంలో దుర్గామాతను దర్శించున్నారు.అనంతరం యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తాజామాజీ ఎంపీటీసీ ధర్మాల రాజసంపత్,మాజీ సర్పంచ్ కెక్కర్ల శ్రీనివాస్ గౌడ్,కొప్పుల రామచంద్రరావు, కొప్పుల గోవర్ధన్ రావు,కొండు అంజయ్య, కాపురవేనా భాస్కర్,బుద్దె ఉదయ్,కాట అనిల్, బాద్రపు ప్రశాంత్,ఉడుత శంకర్,జక్కుల చందన్, జక్కుల మహేష్,కెక్కర్ల రమేష్,కనవేనా సదానందం,ముక్కెర సారధి,జున్ను వాళ్ళ కుమార్, ధర్మాల సాయి చరణ్,ముక్కెర మణిదీప్,కొడారీ సదయ్య,గుమ్మడి ప్రసాద్,పంబా వెంకటేష్,బండి ఆనంద్,కండే కిష్టయ్య,దర్మల సంపత్,తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ,ఫ్యామిలీ డే వేడుకలు



**అక్షర వేదం:సెప్టెంబర్ 28,రామగిరి.**
రామగుండం-3,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యంలో 29-09-2025 సోమవారం సాయంత్రం 06:00 గంటల నుండి రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం నందు సద్దుల బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకలు నిర్వహించబడునని అధికార ప్రతినిధి బి.సుదర్శనం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.ఈ వేడుకల్లో భాగంగా బతుకమ్మ ఆట-పాటలు నిర్వహించడం కోసం తగిన ఏర్పాట్లు చేయడంమే కాకుండా ఉత్తమంగా తీర్చిదిద్దిన బతుకమ్మలను ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులతో పాటు 10 ప్రోత్సాహక బహుమతులు ప్రధానం చేయబడునని అన్నారు.ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులు,కాలనీ మహిళలు అధిక సంఖ్యలో బతుకమ్మలతో విచ్చేసి ఈ వేడుకలను జయప్రదం చేయవలసిందిగా కోరారు.

# నిమిషాంబా దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు


**- పాల్గొన్న మాజీ మంత్రి మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి.**

**- బోడుప్పల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి సౌజన్యంతో అన్నప్రసాద కార్యక్రమం.**



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి/మేడిపల్లి బోడుప్పల్,సెప్టెంబర్ 28,**
దుర్గ మాత నవరాత్రి ఉత్సవల్లో భాగంగా మేడ్చల్ నియోజకవర్గం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ని నిమిషాంబికా దేవి ఆలయం లో మల్లారెడ్డి, సంజీవరెడ్డి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకోవడం జరిగింది.ఆలయం దగ్గర ఏర్పాటు చేసిన అన్న ప్రసాదవితరణ కార్యక్రమం లో పాల్గోని భక్తులకు వడ్డించి భక్తులతో కలిసి అన్నప్రసాదం స్వీకరించడం జరిగింది.మంద సంజీవ రెడ్డి అధ్యక్షుడు, బి.ఆర్.ఎస్. పార్టీ బోడుప్పల్ నగర పాలక సంస్థ మాజీ జిల్లాపరిషత్ సభ్యుల వారి సౌజన్యంతో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, బోడుప్పల్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్,పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకటరెడ్డి,బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నేడు గజలక్ష్మిగా దర్శనమిచ్చిన అమ్మవారు



**అక్షర వేదం/వెంకటేశ్వరపల్లి తొర్రూరు,సన్నూరు:-సెప్టెంబర్ 28.**
వరంగల్ జిల్లా వెంకటేశ్వర పల్లి స్వయంవ్యక్త శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం (సన్నూరు)లో నిర్వహిస్తున్న శ్రీ మహాలక్ష్మి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం రోజున గజలక్ష్మి అమ్మవారుగా దర్శనమిచ్చారు .ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తల మండలి, ఆలయ అభివృద్ధి కమిటి, ఆలయ అనువంశిక పూజారులు, వికాస తరంగిణి సభ్యులు,సన్నూరు సేవకుల బృందం తదితరులంతా పాల్గొన్నారు.అమ్మవారిని పట్టువస్త్రంతో అలంకరించి తమ భక్తిని చాటుకున్నారు.

## మహబూబాబాద్ జిల్లాలో ఇంకా అధికారికంగా వెలువడని స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ లు...



**అక్షర వేదం/ మహబూబాబాద్ :-సెప్టెంబర్ 28.**
సామాజిక మాధ్యమాల్లో అనేక జాబితాలు చెక్కర్లు...
నిన్నటి నుంచి కసరత్తు చేస్తున్న అధికారులు...సోషల్ మీడియా లో తిరుగుతున్న జాబితాలకు..!! అధికారికంగా విడుదలయ్యే జాబితాకు కొన్ని మార్పులు ఉండవచ్చని ఊహాగానాలు. జాప్యానికి కారణం తెలియక..., ఉత్కంఠగా ఎదురుచూస్తున్న మహబూబాబాద్ జిల్లా ప్రజలు...

## మాజీ మంత్రి హరీష్ రావు కి మరియు మాజీ మంత్రి కేటీఆర్ కి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన

**- డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్.**





అక్షర వేదం/డోర్నకల్ నియోజకవర్గం, మహబూబాబాద్ జిల్లా:- సెప్టెంబర్ 28.
బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి హరీష్ రావు లను మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి, ముందస్తు దసరా శుభాకాంక్షలు తెలిపిన డోర్నకల్ మాజీఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్..

# అపోహలు వీడండి.. నేత్రదానంకు ముందుకు రండీ..!

**- నేత్రదాత పెండ్లి పుచ్చిరెడ్డి సంస్మరణలో వక్తల పిలుపు**

**-కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ అభినందన పత్రం**

**అక్షర వేదం సెప్టెంబర్ 28:రామగిరి**
అపోహలు,అనుమానాలు వీడి మరణానంతరం నేత్రదానం చేసి,ఇద్దరికి చూపును ప్రసాధించడానికి అందరూ ముందుకు రావాలని సదాశయ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, జాతీయ ముఖ్య సలహాదారులు నూక రమేష్, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి పిలుపునిచ్చారు.రామగిరి మండలం రామయ్య పల్లె గ్రామానికి చెందిన పెండ్లి పుచ్చిరెడ్డి రైతు ఇటీవల మృతి చెందగా కుటుంబ సభ్యులు బుచ్చిరెడ్డి నేత్రాలను దానం చేసి ఇద్దరికి వెలుగులు ప్రసాదించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మృతుని నివాసంలో గురువారం సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ





నిర్వహించారు.ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి నేత్ర దాతకు నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను సత్కరించి,అభినందన పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నూక రమేష్,సాన రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇంటి పెద్దను కోల్పోయిన కోల్పోయిన విషాదంలో కూడా బుచ్చిరెడ్డి నేత్రాలు దానం చేసి ఇద్దరికీ చూపును ప్రసాదించిన మృతుని,భార్య, కుమారులు పలువురికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అన్ని దానల్లోకెల్ల నేత్రదానం మహా పుణ్యకార్యం అని వివరించారు.లింగమూర్తి నేత్ర,అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారి బంధువులలో 20 మంది నేత్ర అవయవ దేహదానాలకి ముందుకు రావడం జరిగింది వారికి డోనార్ కార్డ్స్ అందించారు.ఈ కార్యక్రమంలో రాజీనామా సదాశయ బాధ్యులు మహేందర్ రెడ్డి,లెగిసెట్టి మధు,ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులు ఉద్యోగులు బంధుమిత్రులు పాల్గొన్నారు.నేత్రదాత కుటుంబ సభ్యులను నేత్ర అవయవ దేహదానాలకు ముందుకు వచ్చిన వారిని జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, జాతీయ కార్యదర్శి భీష్మాచారి,ప్రచార కార్యదర్శి వాసు పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి,మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, రామగిరి మండల అధ్యక్షులు గంట వెంకట రమణారెడ్డి అభినందించారు.

# అన్నదానం మహా దానం

**-అన్నార్తుల ఆకలి తీర్చడం మనస్సుకు ఎంతో ఆనందం.**

**-శ్రీ మహాశక్తి దుర్గా మాత ఆశీస్సులతో ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించిన దుర్గామాత అన్నదాన కార్యక్రమంను ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ప్రారంభించారు**

**అక్షర వేదం /మరిపెడ మండలం ఎంపిడివో కార్యలయం :-సెప్టెంబర్ 28.**
మరిపెడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించిన దుర్గామాత అన్నదాన కార్యక్రమంను ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "దసరా నవరాత్రి మహోత్సవాలు మన భారతీయ సాంప్రదాయాల గొప్పతనాన్ని



ప్రతిబింబిస్తాయి. భక్తి, శ్రద్ధలతో నిర్వహించే అన్నదానం మహాదానంగా పరిగణించబడుతుంది. సమాజంలో ప్రతి ఒక్కరూ పేద, ధనిక తేడా లేకుండా కలిసి భగవంతుని పూజించడం, ఆహారాన్ని పంచుకోవడం ద్వారా సౌహార్ధం, సోదరభావం పెరుగుతాయి" అని పేర్కొన్నారు.ప్రతి ఏడాది దసరా సందర్భంగా జరుగుతున్న ఈ దుర్గామాత అన్నదాన



కార్యక్రమం మరిపెడ మండల ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి నిదర్శనమని ఆయన కొనియాడారు. ప్రజల భాగస్వామ్యంతోనే ఇలాంటి సేవా కార్యక్రమాలు విజయవంతం అవుతాయని, భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం నుండి సహాయం అందించేందుకు తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మండలంలోని పలువురు సామాజిక సేవకులు స్వచ్ఛందంగా సేవలందించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు.

# చెంగిచెర్ల జై శ్రీ రామ్ కాలనీలో ఘనంగా దేవీ శరనవరాత్రి ఉత్సవాలు

**-7వ రోజు శ్రీ చెండి చాముండేశ్వరి దేవీ మాత అలంకరణలో భక్తులకు దర్శనంఇచ్చిన అమ్మవారు.**

**పాల్గొన్న బోడుప్పల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్.**

**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి/మేడిపల్లి: చెంగిచెర్ల,సెప్టెంబర్ 28,**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని జై శ్రీ రామ్ కాలనీ శ్రీ జై దుర్గ భవాని అసోసియేషన్ జై శ్రీ రామ్ కాలనీ అధ్యక్షులు ఆర్ పి గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా దేవీ శరనవరాత్రి ఉత్సవాలలో భాగంగా 7వ రోజు అమ్మావారు శ్రీ చెండి చాముండేశ్వరి దేవీ మాత అలంకరణలో భక్తులు అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. ఈ



సందర్భంగా జై శ్రీ రామ్ కాలనీ శ్రీ జై దుర్గ భవాని అసోసియేషన్ ఆహ్వానం మేరకు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవిగౌడ్ ముఖ్యఅతిధిగా విచ్చేసి మండపంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజాలు నిర్వహించారు. అనంతరం జై శ్రీ రామ్ కాలనీ శ్రీ జై దుర్గ భవాని అసోసియేషన్ ఆధ్వర్యంలో మండపంవద్ద అన్నదాన కార్యక్రమంలో కాలనీ వాసులతో కలసి మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవిగౌడ్ చేతులమీదుగా అన్న ప్రసాదం చేశారు. అనంతరం కొత్త లక్ష్మి రవిగౌడ్ మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ప్రజలందరూ ముఖ్యంగా జై శ్రీ రామ్ కాలనీ వాసులు సుఖ సంతోషాలతో ఉండాలని కార్పొరేషన్ ప్రజలకు మరియు మా రెండవ డివిజన్లోని ఇతర కాలనీల ప్రజలకు దేవీ శరనవరాత్రి ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జై శ్రీ రామ్ కాలనీ వాసులు, మహిళాలు పిల్లలు, జై శ్రీ రామ్ కాలనీ శ్రీ జై దుర్గ భవాని అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నదులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిది

**-ఎఫ్.బీ.హెచ్ అధ్యక్షులు ప్రో.మణికొండ వేదకుమార్**

**-ఎఫ్.బీ.హెచ్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ నదుల దినోత్సవం**

**హైదరాబాద్, సెప్టెంబర్ 28 (అక్షర వేదం) :**
నదులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదని ఫోరం ఫర్ ఏ బెటర్ హైదరాబాద్(ఎఫ్.బీ.హెచ్) అధ్యక్షులు ప్రో.మణికొండ వేదకుమార్ అన్నారు. అంతర్జాతీయ నదుల దినోత్సవం సందర్భంగా ఎఫ్.బీ.హెచ్ ఆధ్వర్యంలో ఆదివారం కొత్త తెలంగాణ చరిత్ర బృందం, దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ గవర్నమెంట్ సిటీ కాలేజీ తో పాటుగా ఏడుపాయల దగ్గర మంజీరా నదిని బృంద సభ్యులు వీక్షించి నదితో





నడక కార్యక్రమన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మణికొండ వేద కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో దాదాపు 100 దేశాల్లో జరుపుతున్న ఈ నదుల దినోత్సవాన్ని ఈ సంవత్సరానికి మెదక్ జిల్లాలోని ఏడుపాయల వద్ద మంజీరా నది సమక్షంలో జరిపినట్లు తెలిపారు. గ్రూప్-1 ఆఫీసర్ కరిపే రాజు, ఫోరం సభ్యుడు వేణుగోపాల్, నీటి నిల్వ పద్ధతుల ఎక్స్



పర్ట్ సుభాష్, సూపరిడెంట్ ఆఫ్ ఇంజనీర్ సర్ ఏం.వెంకటేశ్వర్లు, అంబటి వెంకన్న, బుర్ర సంతోష్, ఎఫ్.బీ.హెచ్ వైస్ ప్రెసిడెంట్ ఎం.హెచ్.రావు, మేనేజర్ ఖైజర్, డా.రమా, డా.పద్మ, సుతారావు వెంకటనారాయణ, నరేందర్, కేటీసీబీ సభ్యులు, తదితరులు పాల్గొని నేటి కాలుష్య ప్రపంచంలో నదుల ప్రాముఖ్యతను వివరించారు.

# బతుకమ్మ కోలాటాల మహిళలకు చీరల పంపిణీ

**-చిలువేరు సమ్మయ్య గౌడ్**
**-మండల కేంద్రంలోని 3 గ్రామాలకు 100 మంది మహిళలకు చీరలు పంపిణీ చేసిన సమ్మి గౌడ్**







**అక్షర వేదం /కేసముద్రం మండలం :- సెప్టెంబర్ 28.**
తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ పండుగను పురస్కరించుకొని కోలాటాలు వేయనున్న మహిళలకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ తరపున ఫౌండేషన్ వ్యవస్థాపకులు,కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ చీరలను అందజేశారు. .కేసముద్రం మండలంలోని, ఉప్పరపల్లి,అర్పణ పల్లి, అమీనాపురం గ్రామాలకు చెందిన100 మంది కోలాటం మహిళా సోదరీమణులకు ఎసల్ల సత్యనారాయణ, చాగంటి రాము,పబ్బతి సారంగం,మోడెం రాజుహరిణి, ఎర్రంశెట్టి అశోక్ ల ఆధ్వర్యంలో తమకు ఏకరూప చీరలు కావాలని మండల నాయకులు గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ ను అడుగగా ఆడబిడ్డలందరికీ అన్నలా అండగా ఉంటానని వారికి ఇచ్చిన మాటకు కట్టుబడి సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని చీరలను అందజేశారు. ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ... ఆడబిడ్డలందరూ తనకు అక్క చెల్లెళ్ళు అని, వారిని తన తోబుట్టువులుగా భావించి అడగగానే చీరలను అందజేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని,నా అనేవారికి ఏ విషయంలోనైనా తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, ఆనందం లోనే కాదు ఆపదలో కూడా అండగా ఉంటానని తెలిపారు.ఈ సందర్భంగా కోలాటం మహిళలు మాట్లాడుతూ... అన్న మీ గొప్ప మనసుకు మీ ఔన్నత్యానికి మేము కృతజ్ఞతగా ఉంటామని, ఒక అన్నగా, ప్రతి కుటుంబానికి కొడుకులా మీరు మండల కేంద్రంలో అందిస్తున్న సేవలు మరువలేనివని, మీ ఆశయాలకు మేము ఎల్లవేళలా అండగా నిలుస్తామని తెలిపారు..ఈ కార్యక్రమంలో ఎర్రంశెట్టి అశోక్, లక్కాకుల సత్యనారాయణ, ఎసల్ల సత్యనారాయణ, చాగంటి రాము, మోడెం రాజు, పబ్బతి సారంగపాణి, కట్టన్న,విజేందర్ గౌడ్,గంధసిరి వెంకట్,రాజా నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**-13 ఏళ్ల తర్వాత .. పాత జ్ఞాపకాలు**
**-మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పునాదులు..**



**అక్షర వేదం /మరిపెడ :- సెప్టెంబర్ 28.**
పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒకచోట చేరి, పాత జ్ఞాపకాలను పంచుకుంటూ, స్నేహబంధాలను బలపరచుకుంటూ, ఆనందోత్సాహాలతో ఆత్మీయంగా నిర్వహించుకునే ఒక కార్యక్రమం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం విద్యార్థులకు జీవితంలో కొన్ని బంధాలు కాలంతో మారిపోతాయి, కానీ కొన్ని కాలాన్ని దాటి నిలిచిపోతాయి. విద్యాసంస్థతో, గురువులతో స్నేహితులతో ఏర్పడిన బంధం అలాంటిదే. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం, మనం తిరిగి ఆ పవిత్ర స్థలాన్ని దర్శించుకునే యాత్ర. ఇక్కడ విద్యను మాత్రమే కాదు, జీవన మార్గాన్ని, ధర్మాన్ని, సేవా భావాన్ని నేర్చుకున్నాం. ఈ పునఃసంధానం, ఆత్మకు ఆనందాన్ని, బంధాలకు బలాన్ని, సమాజానికి సేవా సంకల్పాన్ని అందిస్తుంది. మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2012,2013,2014 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో చదువుకున్న విద్యార్థులు ఆదివారం మరిపెడ కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో అత్మీయ సమ్మేళనం పాట పాటలతో ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా ఒకరికొకరు పలకరించుకొని యోగ క్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు సన్మానించారు. అలనాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ సాయంత్రం వరకు ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులు చలపతిరావు దేవేందర్ రెడ్డి సంధ్యారాణి శంకర్ శ్రీనివాస్ సంధ్యారాణి తులసీదాస్ కవిరాజ్ శంకర్ లక్ష్మణ్ తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# వరల్డ్ హార్ట్ డే సందర్భంగా 'వాకథాన్-అవగాహన' కార్యక్రమం




**హైదరాబాద్, సెప్టెంబర్ 28 (అక్షర వేదం) :**
రెనోవా హాస్పిటల్స్, లంగర్ హౌస్, హైదరాబాద్‌లోని రెనోవా హాస్పిటల్స్ ఎదురుగా ఉన్న బాపుఘాట్‌లో ఆదివారం ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో 3 కి.మీ. నడకథాన్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు, ఆ తర్వాత గుండె ఆరోగ్యం, నివారణ సంరక్షణపై అవగాహన సెషన్ జరిగింది. ముఖ్య అతిథిగా టోలిచౌకి డివిజన్‌లోని గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫియాజ్ హాజరై ఆరోగ్య చిట్కాలు, పిల్లలకు మంచి తల్లిదండ్రుల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమాన్ని రెనోవా హాస్పిటల్స్ డైరెక్టర్ డా.టి.వి. నాగేష్, డైరెక్టర్ డా.శివ కుమార్ నిర్వహించగా డా.ఆరిఫ్ హుస్సేన్ హాజరయ్యారు. సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా.షోయబ్ అహ్మద్, నివారణ సంరక్షణ, అధిక బరువు శిక్షణ కంటే క్రమం తప్పకుండా కార్డియో వ్యాయామాలు, యువకులలో గుండె జబ్బులు పెరుగుతున్న సంఘటనల అవసరాన్ని వివరించారు. ఆరోగ్యకరమైన గుండెను కాపాడుకోవడానికి డా.నగేష్ ఆచరణాత్మక ఆరోగ్య చిట్కాలను పంచుకోగా అడ్మిన్ బృందం నుండి డా.జబివుల్లా గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో స్వీయ సంరక్షణ, రోజువారీ జీవనశైలి దినచర్యల ప్రాముఖ్యతను వివరించారు. బిజినెస్ డెవలప్‌మెంట్ హెచ్ఓడీ షేక్ మొహ్సిన్ నేతృత్వంలోని బిజినెస్ డెవలప్‌మెంట్ బృందం, సయ్యద్ లతీఫ్ ఖాద్రీ, ముష్తాక్, సుభాన్, ఘౌస్, ప్రమోద్, అరుణ్, పవన్ కళ్యాణ్ చారి, పవన్ కళ్యాణ్ యాదవ్ మద్దతు ఇచ్చారు. సంతోష్ బాబు యోగా శిక్షకులు, పార్క్ అసోసియేషన్ సభ్యులు, వందలాది మంది ప్రజలు వాకథాన్‌లో పాల్గొన్నారు.

## 16, వసంతాలు అపూర్వ సమ్మేళనం






**అక్షర వేదం ప్రతినిధి: కమాన్ పూర్ సెప్టెంబర్ 28:**
మండల కేంద్రంలోని వివేకానంద విద్యాలయంలో పదవ తరగతి బ్యాచ్ 2008 - 2009 విద్యసంవత్సరానికి సంబంధించిన పూర్వపు విద్యార్థిని విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని కమాన్ పూర్ మండల కేంద్రంలోని కే ఎన్ ఫంక్షన్ హాల్లో ఆదివారం రోజున ఘనంగా నిర్వహించుకున్నారు 16 సంవత్సరాల అనంతరం పూర్వ విద్యార్థిని విద్యార్థుల అందరితో పాటు అలనాడు తమకు విద్యా బోధన చేసిన గురువులను స్వాగత సుమాంజములు తెలుపుతూ కరతాల ధ్వనులతో ఆహ్వానం పలుకుతూ పేరుపేరునా గురువులను వేదికపైకి ఆహ్వానించి, పుష్ప గుచ్చాలు అందించి ఆసీనులు గావించారు. కార్యక్రమంలో భాగంగా సరస్వతి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు. అనంతరం అప్పటి తమకు చదువు నేర్పిన గురువులైన ప్రధానాచార్యులు, కరస్పాండెంట్, ఆసం రవీందర్, మణిమాల, సురేందర్, సతీష్, శ్రీనివాస్ లకు జ్ఞాపికలు అందజేసి, శాలువాలు కప్పి ఘనంగా ఆత్మీయ సత్కారం చేశారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలను పాటించాలని,తమ నైతిక విలువలు తెలియజేయాలని పేర్కొన్నారు. ఉత్సాహంగా సహపంక్తి భోజనం గావించి 16 సంవత్సరాల అనంతరం ఒకే చోట కలిసిన పూర్వ విద్యార్థులందరూ గత విద్యార్థి దశలో ఆనాటి జ్ఞాపకాలను మధురస్మృతులను గుర్తు చేసుకున్నారు, అనంతరం గ్రూప్ ఫోటోలు తీసుకొని చరవాణిల నంబర్లను నమోదు చేసుకున్నారు. ప్రస్తుతం ఎవరు ఎక్కడ ఉంటున్నారో ఏ ఏ స్థాయిలో ఉన్నారో అలాగే తమ కుటుంబాల గురించి ఒకరినొకరు తెలియపరుచుకున్నారు ఇకపై ప్రతి ఏడాదికి ఒకసారి ఇటువంటి సమ్మేళనం నిర్వహించుకోవాలని ఒకరి కొకరు కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని నిర్ణయించుకున్నారు. ఆనందంతో సాయంకాలం వరకు గడిపినట్లు

## సైబర్ నేరాలపై పలు జాగ్రత్తలు పాటించాలి

**- కాటారం పోలీస్**




**అక్షర వేదం/ కాటారం, సెప్టెంబర్ 28**
సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని హెడ్ కాన్స్టేబుల్ సంతోష్, గణేష్, తిరుపతి రెడ్డి అన్నారు. మండలంలోని కాటారం ఆటో స్టాండ్ వద్ద ఎస్ ఐ ఏ శ్రీనివాస్ ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరాలు బాగా పెరిగాయని, ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. వాట్సప్‌లో వచ్చే లింక్‌లు ఓపెన్ చేయొద్దని అన్నారు. సైబర్ నేరాల్లో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమన్నారు. మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఏ పోలీస్ అధికారి నేరుగా వాట్సప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులు అని ఎవరైనా కాల్స్ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్లకు బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్నారన్నారు. అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణమే 1930లో ఫిర్యాదు చేయాలన్నారు. మైనర్లకు వాహనాలు నడపడానికి ఇవ్వొద్దని, ఎవరైనా తల్లిదండ్రులు ఇస్తే వాహనాలు సీజ్ చేసి తల్లిదండ్రులపై కేసులు నమోదు

## లంబాడీల ఆత్మగౌరవసభ లో ప్రసంగించిన డిఎస్ఎప్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్...



**అక్షర వేదం/మహబూబాబాద్:- సెప్టెంబర్ 28 .**
మహబూబాబాద్ లంబాడీల ఆత్మగౌరవసభ లో ప్రసంగించిన డిఎస్ఎప్ఐ జాతీయఅధ్యక్షుడు డాక్టర్ వివేక్..లంబాడీలు, ఆదివాసీలు కలిసి ఉండాలి.., విబేధాలు సృష్టించాలని చూస్తున్న వారికి ఉమ్మడిగా బుద్ధి చెప్పాలి...ఓ..దళితబిడ్డ గా, డిఎస్ఎప్ఐ జాతీయఅధ్యక్షుడిగా నేను, మా..సంఘం గల్లీ నుంచి ఢిల్లీ దాకా వెంట ఉంటామని హామీ ఇచ్చిన డిఎస్ఎప్ఐ జాతీయఅధ్యక్షుడు డాక్టర్ వివేక్...మహబూబాబాద్ లంబాడీల ఆత్మగౌరవసభ నిర్వాహణకు రూ.2లక్షలు ఆర్థికసహాయం చేసిన డిఎస్ఎప్ఐ జాతీయఅధ్యక్షుడు డాక్టర్ వివేక్..

## దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్-ఉమా దంపతులు





**అక్షర వేదం /మహబూబాబాద్ నియోజకవర్గం :-సెప్టెంబర్ 28.**
17 వ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు.. పట్టణ గంగపుత్ర సంఘం భీష్మ యూత్ వారి ఆధ్వర్యంలో దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాల ఏర్పాటు చేయగా ఆదివారం శ్రీ మహాచడి దేవి అవతారము సందర్భంగా మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్-ఉమా దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొని దుర్గాదేవికి పూజలు చేశారు. అనంతరం దుర్గా దేవి వద్ద ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్ -ఉమా దంపతులు ప్రారంభించారు. దుర్గాదేవి ఆశీస్సులు ఎల్లవేళలా మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్ -ఉమా దంపతులు మొక్కుకున్నారు.

## బోడుప్పల్ పిర్జాదిగూడ లో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

**- ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ మేయర్ అజయ్ యాదవ్,సింగిరెడ్డి పద్మా రెడ్డి, కొత్త కిషోర్ గౌడ్,**





**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి/మేడిపల్లి: బోడుప్పల్,ఫిర్జాదిగూడ, సెప్టెంబర్ 28,**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 9వ డివిజన్లో శేఖర్ రెడ్డి నిర్వహించిన చండీ హోమంలో మరియు వివేకానందనగర్ కాలనీ మరియు పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బుద్ధ నగర్ లో అమ్మవార్లను బోడుప్పల్ మాజీ మేయర్ అజయ్ యాదవ్ తో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్న బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ పూజలో పాల్గొనడం సంతోషంగా ఉందని శరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారని ప్రజలందరికీ ముందుగా దసరా శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం జరిగిన అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియ,బింగి జంగయ్య యాదవ్,బ్రహ్మన్న గౌడ్, పైళ్ల ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ సీనియర్ నాయకులు ఆంజనేయులు ముదిరాజ్ కు ఘన సన్మానం




హైదరాబాద్, సెప్టెంబర్ 28 (అక్షర వేదం) : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టీపీసీసీ) సీనియర్ నాయకుడు, శ్రీ మహంకాళి మాదేశ్వరి ఉత్సవ సమితి దూద్ బౌలి అధ్యక్షులు సి.రాజేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జియాగూడ పురాణపుల్ మహంకాళి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గత 25 సంవత్సరాలుగా నిర్విరామంగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ గొడుగు అంజనేయులు ముదిరాజును శాలువా, పూలమాలతో స్థానిక యువకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గొడుగు ఆంజనేయులు ముదిరాజ్ మాట్లాడుతూ భక్తులు హోమం, కుంకుమార్చన, పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని, భక్తులు ఉదయం సాయంత్రం దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాతను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా మహంకాళి ఆలయ కమిటీ సభ్యులు అరవింద్ ముదిరాజ్, కే.సత్యనారాయణ, జె.సుదర్శన్ తో పాటు యువజన వివిధ రాజకీయ పార్టీ నాయకులు గొడుగు అంజనేయులు ముదిరాజును శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి అభినందించారు.

# అంగరంగ వైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

-మహంకాళి దేవాలయంలో ఆలయ ధర్మకర్త జి.ఆంజనేయులు ముదిరాజ్ పూజలు

-ఇమాంపురలో అమ్మవారికి పూజలు నిర్వహించిన సంఘ సేవకులు శ్రీకాంత్, శాగ సాగర్





**హైదరాబాద్, సెప్టెంబర్ 28 (అక్షర వేదం) :**

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు జియాగూడలోని పలు అమ్మవారి ఆలయాలలో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. జియాగూడ సంజయ్ నగర్ లోని నల్లపోచమ్మ, తుల్జాభవాని ఆలయంలో సామూహిక కుంకుమార్చన నిర్వహించగా మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు మహంకాళి వీధిలోని చారిత్రాత్మక మహంకాళి దేవాలయంలో జరుగుతున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయ ధర్మకర్త గొడుగు ఆంజనేయులు ముదిరాజ్ నేతృత్వంలో మహాచండీ హెూమం, ప్రత్యేక పూజలు, అన్నప్రసాదాల వితరణ పలు ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందిరానగర్ లోని నల్లపోచమ్మ, ముత్యాలమ్మ ఆలయం, మహంకాళి దేవాలయం, లక్ష్మీన ర్సింహ్మనగర్ లోని బంగారు మైసమ్మ దేవాలయం, బైపాస్ రోడ్డులోని కట్టమైసమ్మ దేవాలయం, 2జె బస్టాపు వద్ద రేణుకా ఎల్లమ్మ ఆలయం, డోర్బస్తీ మర్గీమాత ఆలయం, వెంకటేశ్వరనగర్ లోని వరాల మైసమ్మ ఆలయాలలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. వందలాదిగా తరలివస్తున్న భక్తులతో ఆలయాలు కిట కిట లాడుతున్నాయి. ఇమాంపురాలో నవభారత సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన అమ్మవారికి ప్రముఖ సంఘ సేవకులు కుమ్మరికుంట్ల శ్రీకాంత్, శాగ సాగర్, వాటర్వర్క్స్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జి.లక్ష్మీనారాయణ, కుల్సుంపురా పోలీస్ ఇన్స్పెక్టర్ సునీల్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాదాల వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మదిర సత్యనారాయణ, ప్రతినిధులు సంతోష్కుమార్, డి.లక్ష్మీనారాయణ, ఎ.గౌతమ్, సి.వరణ్, సి.బాబు, పలువురు నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# విప్లవ ప్రవాహం భగత్‌సింగ్118 వ జయంతి

## తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్

**అక్షర వేదం / కాటారం, సెప్టెంబర్ 28**

కాటారంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ మనుషులను చంపగలరేమో కానీ,వారి ఆశయాలను చంపలేరని చాటిచెప్పిన విప్లవవీరుడు సర్దార్ భగత్‌సింగ్.ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదంతో స్వేచ్ఛాకాంక్షను రగిల్చి,స్వరాజ్య సాధన పోరాటంలో చిరుప్రాయంలోనే ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన యోధుడు.గొప్ప విప్లవకారుడిగా,స్వాతంత్ర్య సమరయోధుడిగా చరిత్రలో నిలిచిపోయిన వీరుడు భగత్‌సింగ్.ఉరికొయ్య ముందు నిల్చొని ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదమిచ్చారు.ఆ ధైర్యమే విప్లవ ప్రవాహంలా మారి నేటి తరాలకు మార్గదర్శకమైంది.1907 సెప్టెంబర్ 28న నేటి పాకిస్తాన్‌లోని లాహెూర్ సమీపంలోని ఓ గ్రామంలో జన్మించిన భగత్‌సింగ్ మతాల మధ్య సామరస్యతకు,దేశ ప్రజల నడుమ శాంతియుత సహజీవనానికి ప్రతీకగా నిలిచారు.రష్యాలో 1917 అక్టోబర్ విప్లవ ప్రభావంతో భగత్‌సింగ్ 1919లో జలియన్ వాలాబాగ్‌లో జరిగిన మూకుమ్మడి హత్యల తర్వాత బ్రిటీష్ వారు అవలంబించిన 'విభజించి-పాలించు' పద్ధతికి వ్యతిరేకంగా మరింత పదును పెట్టారు.రష్యాలో మాదిరిగా భారతదేశంలో కూడా సోషలిస్టు రాజ్యం,సమసమాజం ఏర్పడాలని భావించారు.జైలుకు వెళ్లడానికి ముందు,జైల్లో ఉరిశిక్ష కోసం ఎదురు చూస్తూ ఆయన విస్తృతంగా మార్క్సిస్టు సాహిత్యాన్ని అధ్యయనం చేసి మారు పేర్లతో పత్రికలకు రహస్యంగా వ్యాసాలు రాసి పంపారు.మార్క్స్,ఎంగెల్స్,లెనిన్,ట్రాట్స్కీల రచనలే కాదు అనార్కిస్టుల,నిహిలిస్టుల రచనలను, యూరప్‌లోని ఉద్యమాలను కూడా అధ్యయనం చేశారు.తన వ్యాసాల్లో ఆయన మతతత్వ ప్రమాదం గురించి దూరదృష్టితో ఖచ్చితమైన హెచ్చరిక చేశారు.మతవాదుల పట్ల ఉదాసీనత ప్రమాదకరం అని బోధించారు.తనకు గురుతుల్యుడు,పితృ సమానులైన లాలా లజపత్ రాయ్ హిందూ మహాసభకు అనుకూలంగా మారినప్పుడు ఆయన



ఘాటుగా విమర్శించారు.భగత్‌సింగ్ కార్యకలాపాలపై లాలా కూడా విరుచుకు పడ్డారు.నన్ను లెనిన్‌లా మార్చడానికి భగత్‌సింగ్ ప్రయత్నిస్తున్నాడని,అతను రష్యన్ ఏజెంట్ అని నిందించారు.అయినప్పటికీ లాలాను బ్రిటీష్ పోలీసులు కొట్టి చంపడాన్ని భగత్‌సింగ్ సహించలేదు.ప్రతిగా బ్రిటీష్ పోలీస్ అధికారిని తుపాకీతో కాల్చి చంపారు. మూఢనమ్మకాలను ఆయన తీవ్రంగా ఖండించారు. అంటరానితనంపై కూడా ఘాటైన వ్యాసాలు రాశారు.విప్లవం అంటే బాంబులు,తుపాకుల సంస్కృతి కాదు.విప్లవం అంటే ప్రస్తుత పరిస్థితుల్లో మార్పు తేవడమనేది ఒక న్యాయమైన ప్రణాళికపై ఆధారపడి జరగాలి అంటూ భగత్‌సింగ్ వివరించారు.జలియన్ వాలాబాగ్ ఘటనలో మరణించినవారిలో అన్ని మతాల వారున్నారు.కానీ ఆ సంఘటన తర్వాత 1924లో దేశవ్యాప్తంగా మత ఘర్షణలు చెలరేగాయి.1925లో ఆరెస్సెస్ ఏర్పడింది.ముస్లిం మతతత్వం కూడా ఆ సమయంలో విస్తరిస్తోంది.బ్రిటీష్ ఎత్తుగడల వల్ల ఆనాడు ప్రజల్లో మత ప్రాతిపదికన లోతైన చీలిక ఏర్పడుతోంది. కొహాట్,పంజాబ్‌లో ఘర్షణల ప్రభావం మరింత ఎక్కువగా ఉన్నది.ఈ ఘర్షణలపై ఒక జాతీయ చర్చ తెరపైకి వచ్చింది.సార్వత్రికంగా అలాంటి మత ఘర్షణలకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉన్నదని స్వాతంత్ర్యోద్యమం గుర్తించింది.మతతత్వం పట్ల ఆనాడు కాంగ్రెస్ అనుసరిస్తున్న విధానాల పట్ల భగత్‌సింగ్ అసమ్మతి వ్యక్తం చేశారు.నాటి కాంగ్రెస్ నాయకత్వం హిందూ,ముస్లిం నాయకులతో శాంతి ఒప్పంద పత్రాలపై సంతకాలు చేయించే ప్రయత్నం చేసింది.దీనికి భగత్‌సింగ్ కూడా మద్దతు ఇస్తూ 'నేడు భారతదేశ పరిస్థితి దయనీయంగా ఉన్నది,ఒక మతానికి చెందిన ప్రజలు పరస్పరం ఇతర మతస్తులను శత్రువులుగా భావిస్తున్నారు.కనుక రాజకీయాల నుంచి మతాన్ని వేరుచేయడమే దీనికి పరిష్కారమని,మతం వ్యక్తిగతమైన విషయం,దానిలో ఎవరూ జోక్యం చేసుకోకూడదని'భగత్‌సింగ్ అన్నారు.ఎవరూ మతాన్ని రాజకీయాల్లోకి జొప్పించే ప్రయత్నం చేయకూడదు.ఎందుకంటే మతం ఎవ్వరినీ ఐక్యంగా ఉంచదు,అందరూ కలిసి ఐక్యంగా పని చేసుకోనివ్వదన్నారు.నాటి గదర్ పార్టీ పిలుపుతో ఉద్యమంలో సిక్కులు,హిందువులు,ముస్లింలు ఉరికంబాలెక్కేందుకు ముందుండేవారు.మతాన్ని రాజకీయాల నుంచి వేరు చేస్తే,మనం భిన్నమతాలకు చెందినవారమైనప్పటికీ,రాజకీయాల్లో మనమంతా కలిసి ఒక చోటకు రావచ్చని భగత్‌సింగ్ ఆనాడే వర్గ చైతన్య ప్రాముఖ్యం గురించి నొక్కిచెప్పారు.మతతత్వాన్ని నిర్మూలించడానికి ఏకైక మార్గం వర్గ చైతన్యమే కిరణ్ అన్నారు. యుఐఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ మాట్లాడుతూ. స్వేచ్ఛాయుత ఆలోచనలకు అడ్డుపడే ప్రతీదీ నశించాల్సిందే అనిపేర్కొన్నారు.సమానత్వం, సామాజిక న్యాయం గురించి భగత్‌సింగ్ చాలా రచనలు చేశారు.సంకుచిత స్వపక్ష దురభిమానులను భగత్‌సింగ్ ప్రజల శత్రువుగా చూశారు. అందుకే నేడు దేశంలో 'భగత్‌సింగ్ తమ్ములం..భరతమాత బిడ్డలం'అని పైకి నినాదాలిచ్చే ఆరెస్సెస్ సంఘీయులు,కర్నాటకలో బీజేపీ అధికారంలో ఉన్నప్పుడు పదోతరగతి పాఠ్యపుస్తకంలో భగత్‌సింగ్ పాఠాన్ని తొలగించి దానికి బదులు ఆరెస్సెస్ వ్యవస్థాపకుడు హెగ్డేవార్ పాఠాన్ని చేర్చారు.భగత్‌సింగ్ బలంగా నమ్మి ప్రచారం చేసిన లౌకిక,ప్రజాస్వామ్య భావాల పట్ల వారిలో దాచిపెట్టుకున్న వ్యతిరేకతకు ఇది ప్రత్యక్ష నిదర్శనం.దేశ ప్రజలకు సంపూర్ణ స్వాతంత్రాన్నిచ్చే మేలైన భారతదేశాన్ని సృష్టించేందుకు భగత్‌సింగ్ చేసిన కృషిని ముందుకు తీసుకువెళ్లే బాధ్యత మనపై ఉన్నది.ప్రజాస్వామిక వ్యవస్థ స్థాపన కోసం సమిధలైపోయిన ఎందరో వీరుల త్యాగఫలాన్ని నేడు ప్రతి భారత పౌరుడూ ఆస్వాదిస్తున్నాడంటే ఆ ఘనత భగత్‌సింగ్ వంటి వీరులు,ధీరులకే దక్కుతుంది.అందుకే నేడు దేశంలో వేళ్లూనుకుపోయిన కుల,మత మౌఢ్యాలు పోవాలంటే లౌకిక,ప్రజాస్వామిక శక్తులు భగత్‌సింగ్ స్ఫూర్తితో దేశ ప్రజలను చైతన్యపరచాలి. ఈ కార్యక్రమంలో నాయకులు కాలినేని రాజమణి. మంథని తోని. తదితరులు పాల్గొన్నారు

# నూతన మొబైల్స్ షాప్ ను ప్రారంభించిన మాజీ మంత్రి



**అక్షర వేదం/ వనపర్తి:**

పెబ్బేరు పట్టణ కేంద్రంలోని సుభాష్ చంద్ర బోస్ చౌరస్తా లో వడ్డె రమేష్ ఏర్పాటు నూతన సోనీ మొబైల్ షాప్ ను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు.వడ్డే రమేష్ & బ్రదర్స్ కు శుభాకాంక్షలు తెలిపి, ఆల్ ది బెస్ట్ చెప్పారు. మీ వ్యాపారం రోజు రోజు కి అభివృద్ధి చెందాలని యువత కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను
కార్యక్రమం లో మండల అధ్యక్షులు వనం రాములు టౌన్ అధ్యక్షులు దిలీప్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కరుణశ్రీసాయినాథ్ వైస్ చైర్మన్ కర్రే స్వామి ఎల్లారెడ్డి గోపిబాబు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# రాజీవ్ యువ వికాస్ పథకం లబ్ధిదారుల పేర్లు మరియు నిధు లు విడుదల చేయాలి

- జిల్లా కన్వీనర్ బంగారు దీపక్ డిమాండ్

**అక్షర వేదం/జగిత్యాల సెప్టెంబర్ 28:**

అవసర నిమిత్తం హడావిడి మధ్య ఘనంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాస్ పథకం కొన్ని నెలల క్రితం ప్రతి మండల ఎంపిడిఓ ఆఫీ సులో ఇంటర్వ్యూలు జరిగిన రా ష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారుల పేర్లు ఎం పిక చెయ్యని కాంగ్రెస్ ప్రభుత్వం రా ష్ట్రవ్యాప్తంగా కొన్ని లక్షల మంది యువత రుణాల ఆశలతో ఎదురు చూసేలా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించలేదు.యు వతను ఆగ్రహానికి దారితీస్తుంది స్థా నిక ఎలక్షన్లు వస్తాయని రాష్ట్ర ప్ర భుత్వం ఎన్నికల ముందు ఓట్ల కో సం రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రకటించిందా లేదా నిజంగానే యు వత భవిష్యత్తు కోసం ప్రకటించింద అని జిల్లా అంబేద్కర్ సంఘం క న్వీనర్ బంగారు దీపక్ కాంగ్రెస్



ప్ర భుత్వాన్ని ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభు త్వం లబ్ధి దారుల పేర్లు మరియు రుణాల నిధులు విడుదల చేయక పోవడం వలన యువత లో తీవ్ర ని రాశతో ఉన్నారు.పేద కుటుంబాలు స్వయం ఉపాధి కోసం ఎదురుచూ స్తున్నారు తెలంగాణ యువత మరి యు ప్రజలు ఈ ప్రభుత్వం పై న మ్మకం లేదని మండిపడుతున్నా రు.గత నాలుగు నెలలుగా యువ తను ఆటపట్టించారని నిజంగానే ఈ ప్రభుత్వానికి సహాయం చేయా లని ఉంటే ఎన్ని రోజులు మౌనంగా ఎందుకు ఉండాలి ఈ పథకాన్ని అ మలు చేయకపోవడం నిరుపేద ల బ్ధిదారులను ఇబ్బందికి గురి చేస్తు న్నట్టుగానే అనిపిస్తుంది ఇది రాజీ వ్ యువ వికాస్ పథకమా లేదా యువతను వంచించిన పథకంగా అనిపిస్తుంది అని బంగారు దీపక్ ఆగ్రహం వ్యక్తం చేశారు.కాబట్టి వెం టనే రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయం పై స్పందించి తెలంగాణ రాష్ట్ర వ్యా ప్తంగా లబ్ధిదారులకు రుణాలు పం పిణీ చేయాలని లేదంటే ఇప్పుడు వచ్చే స్థానిక ఎన్నికలలో యువత ఓటు అనే ఆయుధంతో అధికార కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెప్తారని హెచ్చరించారు

# హనుమాన్ నగర్ హెచ్. ఎన్. డి. ఎస్ ఆధ్వర్యంలో లో ఘనంగా అ మ్మ వారికీ బోనాలు



**అక్షర వేదం/కోరుట్ల సెప్టెంబర్ 28:**

మెట్ పల్లి పట్టణం లోని వెల్లుల్ల రో డ్ దగ్గర అభయ హస్త హనుమాన్ గుడి దగ్గర మైదాన్ వద్ద దుర్గా శ రన్నవ రాత్రి ఉత్సవము లో భా గంగా ప్రతి రోజు అభిషేకం అర్చన అష్టోత్తరపూజలు మంగళ హర తులు జరుగుతున్నాయి. అమ్మ వారికీ హనుమాన్ నగర్ కాలనీ మాతలు మంగళ హరతులతో బో నాలు సమర్పించారు.ఈ కార్యక్ర మం లో హనుమాన్ నగర్ డెవలప్ మెంట్ అభివృద్ధి కమిటీ సభ్యులు కాలనీ వాసులు కుటుంబం సమే తంగా సేవలో పేరు పేరునా పాల్గొ ని కార్యక్రమం విజయవంతం చేశా రు

# వడ్రంగి చూపు సజీవం..!

- అనారోగ్యంతో కోటగిరి లక్ష్మయ్య మృతి
- నేత్రదానం చేసిన కుటుంబం
- అభినందించిన సదాశయ, లయన్స్ క్లబ్ ప్రతినిధులు.

**అక్షర వేదం ప్రతినిధి: కమాన్ పూర్ సెప్టెంబర్ 28:**

ఆయన మరణించినా.. చూపు మాత్రం సజీవంగానే ఉంది. మరో ఇద్దరి దేహంలో ఆయన నేత్రాలు ఈ లోకాన్ని చూస్తూనే ఉన్నాయి. నేత్రదానంతో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించారు, నేత్రదాత కుటుంబం పెద్దపెల్లి జిల్లా కమాన్ పూర్ గ్రామం ఎక్స్ రోడ్ బాపూజీ నగర్ లో నివసించే వడ్రంగి కోటగిరి లక్ష్మయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. మృతుని నేత్రాలను దానం చేస్తే ఇద్దరికి చూపు వస్తుందని మృతుని కుమారులకు సదాశయ బాధ్యులు లక్ష్మణ్ అవగాహన కల్పించారు. స్పందించిన కుమారులు కోటగిరి రాజయ్య, కోటగిరి కొమురయ్య



,కోటగిరి సదయ్య, కోటగిరి రాము నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ సహకారంతో మృతిని కార్నియాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు. నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చిన మృతుని భార్య శంకరమ్మ కుమారులు, కోడళ్లను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, కమాన్ పూర్ మండల అధ్యక్షులు చారి ,జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి అభినందించారు. లక్ష్మయ్య అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

# వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

**హిందుత్వం జీవన విధానం**
**విశ్వశాంతికి ఆధారం శ్రీ బూర్ల దక్షిణామూర్తి**



**అక్షర వేదం ప్రతినిధి:కమాన్ పూర్ సెప్టెంబర్ 28:**
వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆర్ఎస్ఎస్ బూర్ల దక్షిణామూర్తి తెలంగాణ ప్రాంత కార్యకారిణి సభ్యులు పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్ కమాన్ పూర్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజున స్థానిక ఆదివరహ దేవాలయ ప్రాంగణం లో విజయదశమి ఉత్సవం జరిగింది. కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొని ఆయన ప్రసంగించారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.ఎస్ జిల్లా కార్యవహ్ గడ్డి రమేష్, ఖండ కార్యవహ్ బత్తుల సమ్మన్న, జంగపల్లి రాజేష్, తణుకు సుధాకర్, గజ్జెల దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.


# పాలకులు ప్రజా సమస్యలను విస్మరిస్తున్నారు: జూపాక

**- కుల మత రహిత సమాజం కోసం ఐక్యంగా పోరాడుదాం: జూపాక శ్రీనివాస్**




**అక్షరవేదం/గోదావరిఖని: సెప్టెంబర్ 28**
సిపిఐ ( ఎంఎల్) మాస్ లైన్ ( ప్రజాపంథా) ఆధ్వర్యంలో ఆదివారం కుల నిర్మూలన వ్యతిరేక సభ గోదావరిఖనిలో నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిరావు పూలే 1873 సెప్టెంబర్ 24న సత్యశోధకు సమాజ్ అనే సంస్థను153 అనే సంస్థను ఏర్పాటు చేసి అంటరానితనం పోవాలని దేశంలో కుల నిర్మూలన జరగాలని పోరాడాడు అని అన్నారు. మన దేశం ఎంతో అభివృద్ధి అయినది అని అనుకున్నా నేటికీ కుల భావనలు కొనసాగుతున్నాయి అన్నారు. కుల అణచివేతతో పాటు దోపిడీ, పీడనను వివక్షను నేటి పాలకులు ముఖ్యంగా బీజేపీ నాయకత్వంలో మోడీ ప్రభుత్వం కొనసాగిస్తుందని అన్నారు. కులాలను, మతాలను ప్రోత్సహించి అధికారాన్ని కాపాడుకుంటున్నారని, నిజమైన ప్రజా సమస్యలను పరిష్కరించలేకపోతున్నారని విమర్శించారు. కనుక ప్రజలు జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , సావిత్రిబాయి పూలే, పెరియర్ రామస్వామి, చిట్యాల ఐలమ్మ లను స్ఫూర్తిగా తీసుకొని కుల నిర్మూలనకు మతోన్మాదానికి పాసిజానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మన దేశంలో వర్ణవ్యవస్థలో కానీ, దాని వారసురాలుగా ఉన్న కుల వ్యవస్థలో కానీ, పాత వర్గ దోపిడి వ్యవస్థలు మారి, కొత్త దోపిడీ వ్యవస్థలు ఏర్పడుతున్నప్పటికీ, బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర, అతిసూద్ర (దళిత) కులాలుగానే చూడబడుతున్నాయని ప్రపంచంలో మిగతా దేశాల్లో బానిస వ్యవస్థ ఏర్పడినప్పుడు బానిసలు ఎటువంటి పరిస్థితుల్లో కూడా స్వాతంత్రులుగా గాని, యజమానులుగా కానీ వీళ్లు లేదని శాశ్వత నిషేధాలు లేవని. మనదేశంలో బానిస వ్యవస్థకు మారు రూపమే వర్ణవ్యవస్థ అని అన్నారు. కుల రాకాసిని కూకటివేళ్లతో నిర్మూలించగలిగినప్పుడే కుల వ్యవస్థ పోతుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి CPI ML మాస్ లైన్ ప్రజాపంథా సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. అంతర్గాం మండలంలో మెజార్టీ స్థానాలలో పోటీ చేసి గెలుపు దిశగా ఉండే విధంగా పార్టీ శ్రేణులు కలిసికట్టుగా ఐక్యంగా కృషి చేయాలని, ప్రశ్నించే గొంతులను, పోరాడే శక్తులను ఎన్నికల్లో గెలిపించాలని జుపాక శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్ , జిల్లా నాయకులు గుమ్మడి వెంకన్న ఈసంపల్లి రాజేందర్ , గొల్లపల్లి చంద్రయ్య, కోడిపుంజుల లక్ష్మి, మార్త రాములు, కలువల రాయమల్లు, చిలుక రాజు, అరుణోదయ ఓదెలు, నాని, రాజయ్య, సారంగపాణి,తదితరులు. పాల్గొన్నారు.

# మంథని డివిజన్ లో మున్నూరు కాపు భవన నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని మంత్రికి వినతి



**అక్షర వేదం/మంథని,సెప్టెంబర్28:**
మంథని లో మున్నూరు కాపు సంఘం కార్యకలాపాల కోసం, శుభ కార్యాల నిర్వహణ కోసం,రాబోయే తరాలకు అవసరమైన డిజిటల్ లైబ్రరీ, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి,భవన నిర్మాణం కోసం కోటి రూపాయల ప్రభుత్వ నిధులు కేటాయించాలని కోరుతూ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు శనివారం రోజున మంథని డివిజన్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలోని పలువురు నేతలు వినతిపత్రం అందించారు.ఈ మేరకు హైదరాబాద్ లో ఓ ప్రయివేట్ కార్యక్రమంలో శనివారం రాత్రి మంత్రిని కలిసిన కాపు సంఘం నేతలు మాట్లాడుతూ మంథని నియోజకవర్గం పరిధిలో గల 10 మండలాల్లో వ్యవసాయం, ఇతర వృత్తులను నమ్ముకొని పెద్ద సంఖ్యలో కాపు కుల సోదరులు ఉన్నారని జనాభా ప్రకారంగా కూడా నియోజకవర్గం లో కాపులు అధిక సంఖ్యలో ఉన్నారని రాజకీయంగా,ఆర్థికంగా, సామాజికంగా కాపు సంఘం సభ్యులు ఇప్పటికీ వెనుకంజలోనే ఉన్నారన్నారు.
కాపు కుల సంఘం ఐక్యత కోసం గత కొన్ని ఏండ్లుగా గ్రామగ్రామాన కుల సంఘాలు ఏర్పాటు చేసుకొని ఉన్న మంథని డివిజన్ కేంద్రంలో సంఘం అవసరాల కోసం, సమావేశాల నిర్వహణ కోసం,శుభ కార్యక్రమాల నిర్వహణ కోసం స్వంత స్థలం కానీ భవనం కానీ లేకపోవడం చాలా ఇబ్బందిగా ఉందని కాపులకు అధిక ప్రాధాన్యత ఇచ్చే మీ హయాంలో స్థలాన్ని మంథని కేంద్రంలో కేటాయించి సంఘ భవన కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కోటి రూపాయల ప్రభుత్వ నిధుల మంజూరుకు కృషి చేయాలని కోరారు.ప్రభుత్వంలో ముఖ్య భూమిక పోషిస్తున్న మంత్రి నాయకత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు ఇస్తూ తీసుకున్న చారిత్రక నిర్ణయానికి మంత్రివర్గ సభ్యులకు మున్నూరు కాపు సంఘం తరపున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.బీసీ వర్గాల్లో అత్యధిక శాతం ఉన్న కాపు సంఘం సభ్యులకు కూడా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వుడు స్థానాల్లో అత్యధిక స్థానాలు కేటాయించి కాపులకు తగు ప్రాధాన్యత ఇచ్చి రాజకీయంగా సముచిత స్థానం కల్పించాలని ఆ వినతి పత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐలి ప్రసాద్,జిల్లా మున్నూరు కాపు మహాసభ కన్వీనర్ సతీష్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల కిరణ్,మంథని మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ సీపతి బానయ్య,మాజీ ఎంపిటిసి ఎడ్ల సత్యనారాయణ,మంత్రి వ్యక్తిగత సహాయకులు ఇసంపల్లి శ్రీకాంత్,మాజీ సర్పంచ్ లు ఐలి శ్రీనివాస్,కుడుదుల కోటేశ్వర్,సింగిల్ విండో డైరెక్టర్ కొత్త శ్రీనివాస్ మంథని పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పెంటరి రాజు లతో పాటు మంథని డివిజన్ కు చెందిన మున్నూరు కాపు సంఘం నాయకులు కూర కోటేష్,ఐలి రవి,బొడ్డు శ్రీనివాస్,ఆకుల శ్రీనివాస్, లైశెట్టి రాజు పాటు సంఘం నేతలు,మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే

**- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి/ఉప్పల్:సెప్టెంబర్ 28,**
ఉప్పల్ లోని శిల్పారామంలో ఆలయాల పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా మన గుడి- మన బలం కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు, మాజీ గవర్నర్ దత్తాత్రేయ, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ సూరభి వాని దేవి హాజరైనారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయాలను అభివృద్ధి చేయడంతో పాటు అర్చకులకు సిబ్బందికి వేతనాలు అందించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కి దక్కుతుందన్నారు. ఆలయాలకు ఎన్నో నిధులు కేటాయించి అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చామని చెప్పారు . భవిష్యత్ తరాలకు విశ్వాసం నమ్మకాన్ని పెంపొందించాలని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో వేణుగోపాలాచారి, దేవి ప్రసాద్ పలువురు నేతలు పాల్గొన్నారు.

# మెట్ పల్లి ఏడవ వార్డులో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన కృష్ణారావు



**అక్షర వేదం/కోరుట్ల సెప్టెంబర్ 28:**
మెట్ పల్లి పట్టణంలోని ఏడవ వా ర్డు లోని ఇస్లాంపుర లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లు స్లాబ్ నిర్మాణాన్ని పరిశీలించిన కోరుట్ల నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు.ఈ కార్యక్ర మంలో మెట్ పల్లి పట్టణ అధ్యక్షు డు జెట్టి లింగం,పూదరి నర్సాగౌ డ్, అల్లూరి మహేందర్ రెడ్డి, ఏడవ వా ర్డు ఇన్చార్జ్ అబ్దుల్ జాకీర్,రమణ మరియు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదా రులు పాల్గొన్నారు

# ఉప్పేర్ గ్రామంలో దసరా సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది









**అక్షర వేదం జోగులాంబ గద్వాల్ ప్రతినిధి సెప్టెంబర్/28**
ఉప్పేర్ ప్రైమరీ లీక్ 2025 జోగులాంబ గద్వాల్ జిల్లా ధరూర్ మండలం ఉప్పేరు గ్రామం లో దసరా సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది ఇందులో గ్రామంలో యువకులు ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది గ్రామంలో ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఆడడం జరుగుతుంది ఇందులో యువకులు చాలా ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది ఊరు పెద్దలు మరియు యువకులు అందరూ కలిసిమెలిసి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. చిన్న పెద్ద అందరూ యువకులు పాల్గొనడం జరిగింది
మొదటి బహుమతి మాజీ ఉప సర్పంచ్ అంజు రెడ్డి 10016
రెండు బహుమతి హనుమంత్ రెడ్డి 5016 డ్రెస్ స్పాన్సర్ మాజీ ఉప సర్పంచ్ అంజు రెడ్డి మరియు హనుమంత్ రెడ్డి సమీర్ ముజాహిద్ (ధరూర్ మండల్ యూత్ ప్రెసిడెంట్ )మరియు మదన్లాల్ మరియు ఆటో అంజి ఇవ్వడం జరిగింది ఇందులో గ్రామ పెద్దలు మరియు పిల్లలు యువకులు అందరూ చాలా పెద్ద ఎత్తున క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనడం జరిగింది

# దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి



**అక్షర వేదం /వనపర్తి :**
పెబ్బేరు మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ మాజీ జెడ్పిటిసి పెద్దింటి వెంకటేష్ తండ్రి కీ" శే" పెద్దింటి సుంకన్న దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాస్పిటల్ లో సొప్పరి బీచుపల్లి మనవరాలు అనారోగ్య కారణం చేత జర్నీ హాస్పిటల్ లో ఉండగా వారి దగ్గరకు వెళ్లి పరామర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు వనం రాములు యాదవ్ పెబ్బేరు పట్టణ అధ్యక్షుడు దిలీప్ కుమార్ రెడ్డి పెబ్బేరు మున్సిపల్ చైర్ పర్సన్ కర్ణ శ్రీ సాయినాథ్ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్ర స్వామి సత్య రెడ్డి తరులు పాల్గొన్నారు

# శ్రీ మహాలక్ష్మి దేవిగా అమ్మవారి దర్శనం



**అక్షర వేదం ప్రతినిధి:కమాన్ పూర్ సెప్టెంబర్ 28:**
మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ సమీపంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో ఆదివారం రోజున శ్రీ మహాలక్ష్మి దేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజున అమ్మవారిని శ్రీ మహాలక్ష్మి దేవిగా అలంకరించి వేద పండితులైన సముద్రాల శ్రీనివాసాచార్యులు మంత్రోచ్ఛానలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనేకమంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదలు స్వీకరించారు.

# సింగూరు ప్రాజెక్టుకు పోటెత్తిన వరద నీరు నిన్న కూడల మారుతుంది

**– 9 గేట్ల ద్వారా 75 .721వేల క్యూసెక్కుల నీటినిదిగువకు విడుదల చేస్తున్న ప్రాజెక్టు అధికారులు**

**– ప్రాజెక్టు దిగువ భాగంలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్న ప్రాజెక్టు అధికారులు అధికారులు**



**అక్షర వేదం**

పుల్కల్ ఉమ్మడి మెదక్ జిల్లాలోని అతి పెద్ద ప్లాటినా సింగూరు ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 29. 917 కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 16 టీఎంసీల నీరు నిల్వ ఉంది ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు సింగూరు ప్రాజెక్టులోకి ఎగువ భాగం నుండి భారీ ఎత్తున నేటి రావడంతో పాటు అధికారులు అప్రమత్తమై ప్రాజెక్టు అధికారులు 9 గేట్ల ను రెండు మీటర్ల పైకి ఎత్తి సుమారు.75721 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నామని ప్రాజెక్టు అధికారులు చెబుతున్నారు అంతేకాకుండా దిగువ ప్రాంతంలో ఉన్న మంజీర పరిహార ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రైతు అధికారులు సూచిస్తున్నారు ముఖ్యంగా మత్స్యకారులు గొల్ల కాపరులు రైతులు మాజీల నది వైపు వెళ్ళవద్దని హెచ్చరిస్తున్నారు రైతులు కానీ పశు కాపరులు కానీ గొర్ర కాపరులు కానీ మేకల కాపరులు ఆయా గ్రామాల ప్రజలు రైతులు ప్రజలు కానీ రైతులు కానీ మంజీరా తీరం వైపు వెళ్ళవద్దని ప్రాజెక్టు అధికారులు సూచిస్తున్నారు కావున వీటిని దృష్టిలో పెట్టుకొని ప్రాజెక్టు దేవో భాగంలో ఉన్న ప్రాజెక్టు దివాభాగంలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రైతు అధికారులు సూచిస్తున్నారు

# అమ్మ వారి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలి

**– మాజీ ఎంపీటీసీ ముస్కాల శ్రీనివాస్**



**రామగిరి సెప్టెంబర్ 28**

రామగిరి మండల పరిధిలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలలో ఆదివారం ఏడవ రోజు శ్రీ మహా చండి దేవిగా దర్శనం ఇచ్చారు.నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజున అమ్మ వారి నీ శ్రీ మహాచండి దేవిగా అలంకరించి వేద పండితులు మంత్రోచ్ఛారణల నడుమ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు తదనంతరం మహా ప్రసాద వితరణ చేశారు.అనంతరం పన్నూర్ మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మ వారి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారి నీ కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు సతీష్, వెంకటేష్, సంతోష్ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**అక్షర వేదం ప్రతినిధి:పెద్దపల్లి, సెప్టెంబర్ 28:**

కలెక్టరేట్ లో సోమవారం నాడు (29.09.2025) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావద్దని విజ్ఞప్తి చేశారు.సద్దుల బతుకమ్మ పండుగ ఏర్పాట్ల నేపథ్యంలో అధికారులంతా క్షేత్రస్థాయిలో విధులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.


# మంథని గోదావరి తీరంలో ఉన్న పురాతన కట్టడాలు శిథిల వ్యవస్థకు చేరుకుంటున్నాయి

**అక్షర వేదం/మంథని,సెప్టెంబర్ 28:**

మంథని పట్టణం కేంద్రంలో ఉన్న శ్రీ గౌతమేశ్వర దేవాలయం గోదావరి నదికి దక్షిణ తీరాన ఉన్న ఈ దేవాలయం చారిత్రక పురావస్తు,మతపరమైన ఆధారాలకు సాక్షిగా నిలుస్తోంది.గౌతమ మహర్షి ఇక్కడ శివలింగాన్ని ప్రతిష్ఠించడం వల్ల గౌతమేశ్వరాలయం అనే పేరు వచ్చింది.మాఘ మాసంలో నియమానుసారం ఇక్కడ స్నానాదులు చేస్తే ఏడుజన్మల పాపాలు పోతాయని భక్తుల నమ్మకం.గర్భ గృహం, మండపం అను రెండు భాగాలుగా ఉన్న ఈ దేవాలయంలోని గర్భాలయంలోగౌతమేశ్వరుడు పార్వతిమాత మండపంలో నందీశ్వరుడు,కుడివైపున వినాయకుడు ఉన్నారు. ఇక్కడ ప్రతిఏటా నవరాత్రి, మహాశివరాత్రి రోజులలో ఉత్సవాలుజరుపబడుతాయి. పురాతనకాలంలో ఈ ప్రదేశం వేద అభ్యాస కేంద్రంగా ఉండేది.ఇక్కడ వేద పండితులు ఉండేవారు. అందుకే ఈ ప్రాంతాన్ని మంత్రకుటం లేదా మంత్రపురి పిలిచేవారు.దక్షిణ దిశగా ప్రవహించే గోదావరి నది ఈ దేవాలయం దగ్గరికి రాగానే తన దిశను మార్చుకొని తూర్పు ముఖంగా ప్రవహిస్తోంది.గంగాదేవి రాకతో తనను నిర్లక్ష్యం చేస్తున్నాడని అనుమానంతో పార్వతీదేవి గంగను వదిలేయమని శివుడు వేడుకోగా అందుకు శివుడు అంగీకరించలేదు.దాంతో పార్వతి అలుక వహిస్తుంది. ఇదంతా గమనించిన వినాయకుడు తన తల్లి పార్వతి,తమ్ముడు కుమారస్వామిని వెంటపెట్టుకొని గౌతముని ఆశ్రమానికి వస్తాడు. కైలాసంలో ద్వార పాలకుడు జయని పిలిచి ఆవు రూపం ధరించి గౌతముని చేలలో మేయమని వినాయకుడు ఆజ్ఞాపిస్తాడు.జయ ఆవు రూపం ధరించి గౌతముని పంట పొలాల్లో పడి మేస్తుండుగా,గౌతముడు గడ్డి పరకతో ఆ ఆవును



అదిలించగానే,గణపతి ఆజ్ఞ ప్రకారం అది మరణిస్తుంది. గోహత్య మహా పాతకమని తలచి దానిని రూపుమాపుకోడానికి గౌతముడు పరమేశ్వరుడిని ప్రార్థించాడు.పరమేశ్వరుడు కరుణించి మరణించిన గోవుపై గంగను ప్రవహింపచేస్తాడు. శివుడ్ని కూడా తనతోపాటే ఈ ప్రాంతంలో ఉండాలని గంగాదేవి కోరగా ఆమె కోరిక ప్రకారం శివుడు కొండపైన శివలింగంగా వెలిసాడు.ఆ శివలింగాన్ని గౌతముడు ఈ ప్రాంతంతో ప్రతిష్టించి గంగాజలంతో అభిషేకించాడు. పార్వతీదేవి కూడా పరమేశ్వరునిలో సగభాగముగా లీనమైంది.ఈ గౌతమేశ్వర దేవాలయ సముదాయంలో మూడు దేవాలయాలు ఉన్నాయి. కాకతీయుల పాలనలో నిర్మించబడిన ఈ దేవాలయ విమానం,జైన దేవాలయాన్ని పోలి ఉంటుంది.ఈ దేవాలయానికి దగ్గరగా ఒకప్పుడు దేవాలయ గోపురం, ప్రవేశ మందిరాలు ఉండేవి. గర్భగుడి ప్రవేశ ద్వారం వద్ద కాపలాగా నంది ఉండగా మరికొన్ని అందమైన దేవతల విగ్రహాలు ఉన్నాయి.నందికి చెక్కిన ఆభరణాలు, ఆకర్షణీయంగా ఉన్నాయి.దేవాలయ గోడలు,స్తంభాలు, పైకప్పులపై బొమ్మలు, దేవతామూర్తులు హిరణ్య కశిపుడనే రాక్షసుడిని




ప్రహ్లాదుని పాదాల వద్ద ఉంచి సంహరించిన నరసింహుడు వంటివి ఉన్నాయి.మంథనిలోని ఈ గౌతమేశ్వర ఆలయం గొప్ప చారిత్రకమైన పురావస్తు,మతపరమైన ఆధారాలకు సాక్షీభూతంగా నిలిచింది. ఈ ఆలయం వేద అభ్యాసానికి పురాతన ఉదాహరణగా పరిగణించబడుతున్నది. పురాతన కాలంలో అందంగా చెక్కబడిన ఈ ఆలయం ఇప్పుడు శిథిలావస్థకు చేరిన గోడలు,చెట్ల పొదలు కమ్మిన శిల్పాలతో శిథిలావస్థలో ఉన్నది.ఇప్పటికైనా స్థానిక నాయకులు,సంబంధిత అధికారులు చొరవ చూపి జిల్లాలోనే కాకుండా గోదావరి నది తీరంలో ఉన్న ప్రసిద్ధ పుణ్య క్షేత్రంగా గోతమేశ్వర ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు..

# రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ ప్రయాణికుల సౌకర్యార్థం కోసం తెలంగాణ ఆర్టీసీ కీలక నిర్ణయం.


ఆర్టీసీ కొత్త డిపో నిర్మాణం, బస్ స్టేషన్ అప్‌గ్రేడేషన్, పునరుద్ధరణ, బస్ స్టేషన్ల ఆధునీకరణ కోసం 108.02 కోట్లు మంజూరు చేస్తూ పరిపాలన అనుమతులు

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**అక్షర వేదం/ హైదరాబాద్**

పరిపాలన అనుమతులు బాగంగా

1. మద్దుల్ బస్ స్టేషన్
2. నాగర్ కర్నూల్ బస్ డిపో
3. మహబూబ్ నగర్ బస్ స్టేషన్
4. రెగొండ బస్ స్టేషన్
5. వేములవాడ బస్ స్టేషన్
6. గంగాధర బస్ స్టేషన్
7. నిజామాబాద్ బస్ స్టేషన్
8. ఘన్‌పూర్ బస్ స్టేషన్
9. పాల్వంచ బస్ స్టేషన్
10. మునుగోడు బస్ స్టేషన్
11. చండూర్ బస్ స్టేషన్
12. చౌటుప్పల్ బస్ స్టేషన్
13. ఐజా బస్ స్టేషన్
14. వనపర్తి బస్ స్టేషన్
15. పెబ్బైర్ బస్ స్టేషన్
16. కొల్లాపూర్ బస్ స్టేషన్
17. పెంట్లవెల్లి బస్ స్టేషన్
18. దమ్మపేట బస్ స్టేషన్
19 మండలపల్లి బస్ స్టేషన్
20. అశ్వరావుపేట బస్ డిపో
21. హుస్నాబాద్ బస్ డిపో
22. కథలాపూర్ బస్ స్టేషన్
23. గోదావరిఖని బస్ స్టేషన్
24. గూడూరు బస్ స్టేషన్
25. మర్రిగూడ బస్ స్టేషన్
26. నెక్కొండ బస్ స్టేషన్
27. నర్సంపేట బస్ స్టేషన్
28. వలిగొండ బస్ స్టేషన్
29. నర్సంపేట బస్ స్టేషన్ (గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్ షాపింగ్ కాంప్లెక్స్)
30. నెక్కొండ బస్ స్టేషన్ (షాపింగ్



TELANGANA STATE ROAD TRANSPORT CORPORATION

Proceeding No. CCE/DB/110(50)/2025-26 Dated: 27.09.2025

VC & MD has accorded Administrative Sanction for Construction of New Depot, Facelifting, Upgradation, Renovation, Modernisation of Bus Stations and CC Pavements of the Bus Depots at the following places, for a total amount of Rs.10,802.16 Lakhs.

| | |
|---|---|
| 1. Madgul Bus Station | 2. Nagarkurnool Bus Depot |
| 3. Mahabubnagar Bus Station | 4. Regonda Bus Station |
| 5. Vemulawada Bus Station | 6. Gangadhara Bus Station |
| 7. Nizamabad Bus Station | 8. Ghanpur Bus Station |
| 9. Palvancha Bus Station | 10. Munugodu Bus Station |
| 11. Chandur Bus Station | 12. Choutuppal Bus Station |
| 13. Ieeza Bus Station | 14. Wanaparthy Bus Station |
| 15. Pebbair Bus Station | 16. Kollapur Bus Station |
| 17. Pentlavelly Bus Station | 18. Dammapeta Bus Station |
| 19 Mandallapally Bus Station | 20. Aswaraopeta Bus Depot |
| 21. Husnabad Bus Depot | 22. Kathalapur Bus Station |
| 23. Godavarikhani Bus Station | 24. Gudur Bus Station |
| 25. Marriguda Bus Station | 26. Nekkonda Bus Station |
| 27. Narsampet Bus Station | 28. Valigonda Bus Station |

29. Narsampet Bus Station (Ground Floor and First floor Shopping Complex)
30. Nekkonda Bus Station (Shopping Complex)

In view of the above sanction, the Civil Engineering Department is hereby directed to initiate and take up all further necessary action for execution of the approved works.

27/09
EXECUTIVE DIRECTOR (E & AM)

కాంప్లెక్స్)

పైన పేర్కొన్న మంజూరు దృష్ట్యా, ఆమోదించబడిన పనుల అమలుకు అవసరమైన అన్ని చర్యలను ప్రారంభించి, చేపట్టాలని సివిల్ ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించడం




జరిగింది..

గత 10 సంవత్సరాలు ఆర్టీసీ నిర్వీర్యం అయి ఇబ్బందుల నుండి మహా లక్ష్మీ పథకం ద్వారా నూతన బస్సుల కొనుగోలు ,కొత్త బస్సు డిపోల ఏర్పాటు ,బస్ స్టేషన్ ల అభివృద్ధి ఆధునీకరణ చేయడం ఉద్యోగుల సంక్షేమం పై ఆర్టీసీ దృష్టి సారించింది.సంస్థ పరిరక్షణ ,ప్రయాణికుల భద్రత ,ఉద్యోగుల సంక్షేమం మూడు విధానాలతో ఆర్టీసీ మరింత ముందుకు పోతుంది.

# భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా నివాళులర్పించిన- పి.వై.ఎల్.జిల్లా అధ్యక్షులు బీరెల్లి దానయ్య

**జోగులాంబ గద్వాల జిల్లా ,అక్షర వేదం**

గద్వాల పట్టణంలో భగత్ సింగ్ 118 జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... భారతదేశ స్వేచ్ఛ, స్వాతంత్రం కోసం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగ పోరాడి ఉరికొయ్యలను ముద్దాడిన విప్లవ వీరుడు భగత్ సింగ్ అని అన్నారు.మన దేశ భవిష్యత్తును కాపాడుకోవడం కోసం దేశంలో ఉన్న విద్యార్థులు,యువకులు విప్లవ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్ ల పోరాట స్ఫూర్తితో దేశవ్యాప్తంగా మరో స్వతంత్ర పోరాటానికి యువతీ, యువకులు, ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం,ప్రధాని నరేంద్ర మోడీ మతోన్మాద ఫాసిస్టు భావజాలాన్ని ప్రతి మనిషిలో చొప్పించడం కోసం బలవంతపు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.మతోన్మాద ఫాసిస్టు భావజాలానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న ప్రతి మనిషిని అణచివేస్తున్నారు.నక్సలిజం పేరుతో అమాయకులైన ఆదివాసీలను,గిరిజనులను వందలాది మందిని తమ రక్షణ బలగాల చేత చంపి వేస్తున్నారు. దేశాన్ని,దేశంలో ప్రజలను కాపాడాల్సిన ప్రభుత్వాలు,



పాలకులు,రక్షణ బలగాలు నక్సలిజం పేరుతో ప్రజలను, ఆదివాసీలను,విద్యార్థులను, యువకులను, మేధావులను సైతం సంవత్సరాల తరబడి జైల్లో నిర్బంధిస్తూ,బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో నిత్యం మారణ హెూమాన్ని కొనసాగిస్తున్నారు.ఈ మతోన్మాద ఫాసిస్టు బిజెపి ప్రభుత్వం,మోడీ అమిత్ షా విధ్వంసం కొనసాగిస్తున్న మారణకాండ కు వ్యతిరేకంగా దేశ ప్రజలందరూ భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో ఈ దోపిడీ వ్యవస్థను కూల్చివేయడానికి సిద్ధపడాలని అన్నారు.అదే పోరాట స్ఫూర్తితో ఉద్యమిద్దాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో లత్తిపురం రవి, రాము,ఆంజనేయులు,భీమేష్, తదితరులు పాల్గొన్నారు.